
సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 1-1-2018

- నామినేటెడ్ పదవుల పల్లకీలో టీఆర్ఎస్ శ్రేణులు
- సంస్థాగత పదవుల కోసం కాంగ్రెస్ ఎదురుచూపులు
- పూర్వ వైభవం సాధించే దిశగా వైఎస్సార్‌సీపీ
- విస్తరణ కాంక్షతో ముందుకెళుతున్న బీజేపీ
- పోరుబాటలో సాగుతున్న వామపక్షాలు



సరికొత్త ఆశలు..

2018 ఆరంభమైంది. జిల్లాలో సరికొత్త రాజకీయ చిత్రం ఏర్పడనుంది. ఇప్పటికే ఆయా పార్టీల శ్రేణుల్లో స్థానిక ఎన్నికల ఊపు నెలకొంది. గులాబీసేనలో నామినేటెడ్ జోష్ నెలకొనగా.. హస్తం పార్టీలో ఆశలు చిగురిస్తున్నాయి. అమిత్‌షా రాష్ట్ర పర్యటనపైనే కమలదళం ఆశలు పెట్టుకుంది. వామపక్షాలు పోరుబాట పట్టగా.. వైఎస్సార్ సీపీ పూర్వవైభవ దిశగా ముందుకు సాగుతోంది.

సాక్షి, కొత్తగూడెం:

రాజకీయ పార్టీల శ్రేణుల్లో సరికొత్త వాతావరణం నెలకొంది. 2018 ఏడాది మధ్యలో పంచాయతీ ఎన్నికలు జరగనుండడంతో పాటు తర్వాత సాధారణ ఎన్నికలు రానుండడంతో జిల్లాలోని ఆయా పార్టీ నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. క్షేత్రస్థాయి కార్యకర్తలతో నూతనోత్సాహం ఏర్పడింది. కొత్త ఏడాది కానుకగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించడంతో అధికార టీఆర్ఎస్ శ్రేణులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇన్నాళ్లు ఊరిస్తూ వచ్చిన నామినేటెడ్ పదవులు ఎప్పుడెప్పుడు వరిస్తాయా అని ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. జిల్లాలో ప్రధానమైన భద్రాచలం, అన్నపురెడ్డిపల్లి ఆలయ కమిటీలతో పాటు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్ల పదవులు ఆశించే వారు ఉవ్విళ్లూరుతున్నారు. మొదటి నుంచి పనిచేసే వారితో పాటు, రాష్ట్ర స్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో వివిధ రకాల పదవులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుని టీఆర్ఎస్‌లో చేరిన వలస నాయకులు నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా కమిటీ రద్దు

- మిగతా 2లో..

న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న జేసీ రాంకిషన్, పక్కన తహసీల్దార్ గన్యా



మొదటి విడత 'ప్రక్షాళన' భేష్

-పాల్వంచరూరల్

-16లో

11లో

మినీ FOCUS

లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు


సరి'కొత్త' ఆశలు

▶మొదటి పేజీ తరువాయి

చేసి 15 నెలలు దాటడంతో సంస్థాగత పదవులకు కూడా ఎదురుచూపులు తప్పడంలేదు. క్షేత్రస్థాయి శ్రేణుల్లో అసంతృప్తిని తొలగించేందుకు పార్టీ అధినేత నిర్ణయించడంతో కొంత ఊరట పొందారు.

- ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సంస్థాగత పదవుల విషయమై శ్రేణుల్లో సరికొత్త ఆశలు నెలకొన్నాయి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసేందుకు అధిష్టానం తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా భద్రాద్రి జిల్లాకు సంబంధించి డీసీసీ అధ్యక్షుడు, కార్యవర్గం నియామకంపై ఉత్కంఠ నెలకొంది. స్థానిక ఎన్నికలు, అనంతరం సాధారణ ఎన్నికలు వస్తుండడంతో సంస్థాగత పదవులపై శ్రేణుల్లో మరిన్ని ఆశలు చిగురిస్తున్నాయి.
- రానున్న స్థానిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని పంచాయతీల్లో పోటీ చేసేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేందుకు జిల్లాలో కార్యవర్గాన్ని విస్తరించేందుకు నిర్ణయించారు.
- మోదీ–అమిత్‌షా మేనియాతో జిల్లాలో బలపడాలని కమలదళం ప్రయత్నిస్తోంది. ఈ నెలలో రాష్ట్రంలో 5 రోజుల పాటు పర్యటించి భవిష్యత్ కార్యాచరణకు బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా నిర్ణయించడంతో జిల్లా శ్రేణుల్లో ఊపు వచ్చింది. మారుమూల ప్రాంతాల్లో విస్తరించేందుకు సంస్థగతంగా మరిన్ని పదవులు ఇచ్చేందుకు నిర్ణయించడంతో పాటు, స్థానిక ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పావులు కదుపుతోంది. దీంతో శ్రేణుల్లో ఆశలు పెరిగాయి.
- ఇక భద్రాద్రి జిల్లాలో ప్రాబల్యం ఎక్కువగా కలిగిన వామపక్షాలైన సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ పార్టీలు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సర్వశక్తులూ ఒడ్డేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రజాక్షేత్రంలో పోరుబాటకు దిగాయి. గ్రామ స్థాయిలో సంస్థాగతంగా బలోపేతమయ్యేందుకు శ్రేణులను సిద్ధం చేస్తున్నాయి. మండల మహాసభలు పూర్తిచేసుకుంటున్న సీపీఎం ఈ నెల మొదటివారంలోనే జిల్లా మహాసభలను జరుపుకోనుంది.
- ఇక టీడీపీ పుంజుకునే పరిస్థితి కనిపించడంలేదు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోనే కేడర్‌తో అంతా టీఆర్‌ఎస్‌లో చేరింది. అనంతరం రేవంత్‌రెడ్డితో కొందరు కాంగ్రెస్‌లో చేరారు. మిగిలిన ఒకరిద్దరు నాయకులు కూడా నైరాశ్యంలోనే ఉన్నారు.

పథకం ప్రకారమే చంపేశాడా..?!



ప్రవళిక పేరుతో శ్రీనివాసరావే రాశాడని భావిస్తున్న సూసైడ్ నోట్

అశ్వారావుపేట: మండలంలోని నెమలిపేట పాఠశాలలో అక్కడి విద్యావలంటీర్ హత్య సంచలనం సృష్టించింది. ఆమె మృతదేహం వద్దనే, ఆమె పేరుతో 'సూసైడ్ నోట్' కనిపించింది. ''పథకం ప్రకారమే చంపాడు'' అనే అనుమానాలకు ఈ సూసైడ్ నోట్ బలాన్నిస్తోంది.

● అతడి పేరు శ్రీనివాసరావు(24). కుక్కునూరుకు చెందిన వనమా వెంకటేశ్వరరావు కుమారుడు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్‌లోని మందుల కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇతడికి ఆరు నెలల వయసు ఉన్నప్పుడే తల్లి చనిపోయింది. మేనమామ సంరక్షణలో పెరిగాడు.

● ఆమె పేరు మీనా ప్రవళిక(22). దమ్మపేట మండలం నెమలిపేట ఏకోపాధ్యాయ పాఠశాలలో విద్యావలంటీర్‌గా పనిచేస్తోంది. వేంసూరు మండల పరిషత్ కార్యాలయంలో యూడీసీగా పనిచేస్తున్న ఊటుకూరు శ్రీనివాసరావు కుమార్తె. వీరిది కూడా కుక్కునూరు గ్రామమే. అశ్వారావుపేటలో నివాసముంటున్నారు.

● ఈ రెండు కుటుంబాల మధ్య దూరపు బంధుత్వం ఉంది. శ్రీనివాసరావు, మీనా ప్రవళిక.. వరుసకు బావామరదలు. ఇద్దరి మధ్య గతంలో ప్రేమాయణం సాగింది. ఈ విషయం ఇరు కుటుంబాల పెద్దలకు కూడా తెలుసు.

● తన కుమారుడికి ప్రవళికను ఇచ్చి వివాహం చేయాలని ఆమె తండ్రిని, శ్రీనివాసరావు(హంతకుడు) తండ్రి వెంకటేశ్వరరావు గతంలో కోరారు. తన కూతురికి ఇప్పట్లో పెళ్లి చేసే ఆలోచన లేదని ఆమె తండ్రి శ్రీనివాసరావు చెప్పారు.

● ఇది జరిగిన కొన్నాళ్లకు, ప్రవళికకు వేరొక యువకుడితో వివాహాన్ని ఆమె తల్లిదండ్రులు నిశ్చయించారు. దీనికి ఆమె అంగీకారం కూడా ఉంది. ఇది, ఆమె ప్రియుడైన శ్రీనివాసరావుకు నచ్చలేదు. కోపం తెప్పించింది. ఇదే విషయం మాట్లాడేందుకు ఆమె పనిచేస్తున్న పాఠశాల వద్దకు శనివారం సాయంత్రం వచ్చాడు. అప్పటికే పిల్లలంతా వెళ్లిపోయారు. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకున్నారు.

● అప్పటికే అతడి వద్ద చిన్న సైజు విషపు బాటిల్, చిన్న కత్తి ఉంది. కొద్దిసేపటి తరువాత.. ఆమె పాఠశాల గదిలోకి పరుగెత్తి తలుపు వేసుకుంది. తన అన్నయ్యకు ఫోన్ చేసి చెప్పింది. ఆయన రాగానే తలుపు తీసి బయటకు పరుగెత్తబోయింది. తలుపు పక్కనే మాటువేసిన శ్రీనివాసరావు.. ఆమె బయటకు రాగానే కత్తితో పొడిచి చంపాడు. ఆ తరువాత అతడు కూడా, తన జేబులోని విషాన్ని మింగి ఆత్మహత్య చేసుకున్నాడు.

పథకం ప్రకారమే జరిగిందా..?!

ఆమె మృతదేహం వద్ద పోలీసులకు సూసైడ్ నోట్ దొరికింది (పైనున్న ఫొటో చూడండి). దీనినిబట్టి, శ్రీనివాసరావు పథకం ప్రకారమే ఆమెను హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించాలనుకున్నాడని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారు ఇలా భావిస్తున్నారు... ''తనతో పెళ్లికి ఆమెను ఒప్పించాలనుకున్నాడు. ఒప్పుకోకపోతే ఆమెకు విషమిచ్చిగానీ, కత్తితో పొడిచిగానీ చంపి, ఆత్మహత్యగా చిత్రీకరిద్దామనుకున్నాడు. అందుకే, ఆమె తన తండ్రిని ఉద్దేశించి రాసినట్టుగా లేఖను సృష్టించాడు. తన దగ్గర పెట్టుకున్నాడు. పెళ్లికి ఆమె అంగీకరించలేదు. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అతడు ఏమైనా చేస్తాడేమోనన్న భయంతో ఆమె గదిలోకి వెళ్లి దాక్కుంది. తన అన్నను చూడగానే తలుపు తీసి బయటకు పరుగెత్తబోయింది. అప్పటికే కోపోద్రేకంతో అక్కడే ఉన్న శ్రీనివాసరావు.. ఆమె బయటకు రాగానే పట్టరాని కోపంతో కత్తితో పొడిచాడు. ఆమె అన్న అక్కడే ఉండడం, తప్పించుకునే అవకాశం లేకపోవడం, మనసులో ఉద్రేకం-భయాందోళన... ఇవన్నీ తట్టుకోలేకపోయాడు. తన జేబులోని చిన్నపాటి బాటిల్‌లోగల (తక్షణమే పని చేసే) విషాన్ని మింగాడు. ఆమె పేరుతో అతడే రాసుకున్న సూసైడ్ నోట్ అక్కడే, ఆమె మృతదేహం పక్కనే జారి పడింది''.

అలా చేసి ఉంటే.. ఇలా జరిగేది కాదేమో...!

''ప్రవళిక వివాహం సాధ్యపడదన్న విషయాన్ని అతడికి ఆమె తండ్రి ముందుగానే చెప్పి ఉండాల్సింది. ఇద్దరి మధ్య ప్రేమాయణం ఉన్నందున రెండు కుటుంబాల వారు చర్చించుకుని ఉండాల్సింది. ఇది జరగలేదు. ఆమెగానీ, ఆమె తండ్రిగానీ శ్రీనివాసరావుకు ముందుగానే విషయం చెప్పలేదు. ఇది అతడిలో కోపాన్ని పెంచింది. తనను మోసగించారన్న అభిప్రాయాన్ని ఏర్పరిచింది. స్వతహాగా వాడు మంచోడు. ఇలా చేశాడంటే నమ్మలేకపోతున్నాం. ఆ తండ్రీ కూతురు అలా చేసి ఉంటే.. ఇలా జరిగేది కాదేమో...!'' అని, శ్రీనివాసరావు కుటుంబీకులు, బంధువులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

3312 82/1114 02°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్కైఫాల్
రా.09.00 ద రెవెనెంట్



హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో


ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో శనివారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,050	1,050
పెసలు	3,500	2,600
కందులు	4,150	3,900
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	2,005	2,005
ఏ/సీ మిర్చి	9,000	7,400
ఎండుమిర్చి	8,700	7,400
పత్తి	5,200	4,000

–ఖమ్మం,వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	167	197



పాడి-పంట

ఈ వారం వ్యవసాయ సూచనలు

రబీసాగులో తెగుళ్లు

శనగ

రబీలో విత్తిన శనగ పంటలో ఎండుతెగులు, కాయతొలుచు పురుగు ఉధృతిని గమనించడమైనది.

- **శనగపచ్చ పురుగు :** ఈ పురుగు మొగ్గ పూత, పిందె దశల్లో ఎక్కువగా ఆశిస్తుంది.
- తల్లి పురుగు లేత చిగుళ్లపై, పై మొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేత పసుపు రంగు గుడ్లని పెడుతుంది. నార పురుగులు మొగ్గల్ని గోకి తింటూ తర్వాత దశలో మొగ్గల్ని తొలచి కాయలోకి చొప్పించి మిగిలిన శరీరాన్ని బయటుంచి లోపల గింజలను తిని డొల్ల చేస్తాయి. పురుగు తిన్న కాయకు గుండ్రటి రంధ్రాలు కనిపిస్తాయి.
- ఈ పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు

- ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. మొక్క అన్ని దశల్లోనూ వ్యాపించినా, కాయ దశలో ఎక్కువగా ప్రభావితమగును.
- తెగులు సోకిన మొక్కల ఆకులు వడలిపోయి, పసుపు రంగులోకి మారి రాలిపోతాయి. తెగులు వచ్చిన మొక్కలు అక్కడక్కడ గుంపులు గుంపులుగా చనిపోతాయి.
- ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును కలిపి మొక్కల మొదళ్లు తడిచే విధంగా తెగులు ఆశించిన మొక్కలు, దగ్గరలో ఉన్న మంచి మొక్కలకు కూడా పోయాలి.

మిరప

- **పూత పురుగు :** ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్న మిరప పంటకు పూత పురుగు ఆశించి నష్టపరుస్తున్నట్లు సమాచారం. అందుకే ముందుగానే దీనిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.



- పూత, పూమొగ్గలపై గుడ్లు పొదగబడి, బయటకు వచ్చిన అతి చిన్న లార్వాలు పూలలోని అండాశయాన్ని తొలిచి తినటం వల్ల అండాశయం తెల్లగా మారి ఉబ్బుతుంది. పూ మొగ్గలు విచ్చుకోక రాలిపోతాయి.
- పిందె దశలో కాయలు గిడసబారి, గింజలు లేకుండా త్వరగా పండుబారి, కాయలు కొంకర్లు తిరిగి, పూత కాత విపరీతంగా రాలుతుంది.

కొమ్ము ఎండు, కాయకుళ్లు తెగులు

- ఈ తెగులు ఆశించడం వల్ల ముదురు కొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి, కొమ్మలపై నుంచి కిందకు ఎండుతాయి.
- పండు కాయలమీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్లిపోతాయి.
- ఈ తెగులు నివారణకు ఎకరానికి ప్రొపికొనజోల్ 200 మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 100 మి.లీ లేదా 200 మి.లీ అజాక్సీస్ట్రోబిన్ లేదా 500 గ్రా. కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 5% పైరక్లోస్ట్రాబిన్+మిటిరమ్ 55%(క్యాబ్రియోటాప్ 600 గ్రా.) పూత సమయంలో, కాయలు పండుబారే సమయంలో పిచికారీ చేయాలి.

వరి

చలికాలంలో వరి నారుమళ్ల యాజమన్యం : ప్రస్తుతం ఎదుగుతున్న దశలో ఉన్న వరి నారుమళ్లను చలి నుంచి సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



- చలి వల్ల నారు ఎదుగుదల లోపించడం సర్వసాధారణం. కావున చలి నుంచి కాపాడటానికి నారు మడులను పలచని పాలిథిన్ పట్టాలో లేదా యూరియా బస్తాలతో కుట్టిన పట్టాను కర్రలతో లేదా ఇనుప ఊచలతో నారుమడిపై నుంచి రాత్రి వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేసినట్లయితే వేడి వల్ల నారు త్వరగా 3–4 వారాల్లో 3–4 ఆకులు తొడిగి నాట్లు వేయడానికి అనుకూలంగా ఉంటుంది.
- నారుమడిలో అగ్గి తెగులు ఆశించకుండా ముందస్తు చర్యగా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లీటరు నీటిలో ఒకసారి పిచికారీ చేయాలి.

విస్తరణ సంచాలకులు
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము, హైదరాబాద్

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.



మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
కొత్తగూడెం 9848679191
కొత్తగూడెం రూరల్ 7032022883
కొత్తగూడెం అర్బన్ 9949702944
కొత్తగూడెం టౌన్ 8008091951
సింగరేణి 9866929851
పాల్వంచ 9885250231
పాల్వంచ రూరల్ 9908224897
జూలూరుపాడు 9704856686
చుంచుపల్లి 9010302330
సూపర్‌బజార్ 9347111131
సుజాతనగర్ 9440146603
కొత్తగూడెం లీగల్ 9948246376

నూతన ఉత్సాహం

- గుడ్‌బై 2017.. వెల్‌కమ్ 2018
- అర్ధరాత్రి కోలాహలంగా న్యూ ఇయర్ సంబరాలు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న యువత

చేదు జ్ఞాపకాలకు వీడ్కోలు పలుకుతూ... కొంగొత్త ఆశలకు స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టారు జిల్లా వాసులు. ఈ ఏడాదైనా తమకు కల సిరావాలంటూ అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్, బాబుక్యాంప్, బర్మాక్యాంప్, రామవరం, గణేష్‌బస్తీ, హనుమాన్‌బస్తీ, రైటర్ బస్తీ, జూలూరుపాడు, సుజాతనగర్, పాల్వంచ తదితర ప్రాంతాల్లో యువత వేడుకలను ఘనంగా నిర్వహించారు. జోరుగా కేక్‌లు కట్ చేశారు. పలు రకాల కేక్‌లతో బేకరీలు కళకళలాడాయి. అర్ధరాత్రి వేళ 12 గంటలకు ప్రజలంతా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు ఫోన్లు చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత అర్ధరాత్రి ద్విచక్రవాహనాలపై రోడ్లపై తిరుగుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అయ్యప్పటవర్స్‌లో యోగా శిక్షకురాలు త్రివేణి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. – కొత్తగూడెంటౌన్

2018కి వెల్‌కమ్ చెబుతున్న యువతులు




కొత్తగూడెంటౌన్: నృత్యం చేస్తున్న మహిళలు


జూలూరుపాడు: న్యూ ఇయర్ వేడుకల కోసం ఏర్పాటు చేసిన కేక్స్ స్టాల్


కొత్తగూడెంఅర్బన్: గాంధీపథం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..


సుజాతనగర్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..


కొత్తగూడెంటౌన్: రంగుల అమ్మకాలు


తారాజువ్వల సందడి

నూతన సంవత్సరంలో శుభాలు కలుగాలి: ఎమ్మెల్యే వెంకటరావు

కొత్తగూడెంఅర్బన్: నూతన సంవత్సరం అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సాయంతో 2017 పాల్వంచలో ఉక్కు పరిశ్రమకు కేంద్రం నుంచి సానుకూల ప్రకటన వచ్చిందని గుర్తుచేశారు. దీంతో పాటు 250 ఎకరాల్లో సెంట్రల్ పార్కు ప్రారంభం చేసుకోగలిగామని అన్నారు. వచ్చే సంవత్సరంలోనూ కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెంకటరావు పేర్కొన్నారు.

స్థలాన్ని ఆక్రమిస్తున్న అధికారులను అడ్డుకున్న మాజీ మంత్రి వనమా


అధికారులతో మాట్లాడుతున్న అఖిలపక్షం

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం పట్టణం గొల్లగూడెంలోని హర్షత్ రాఠి ఇంటి స్థలాన్ని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోబోతుండగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు వారిని అడ్డుకున్నారు. వనమాతోపాటు అఖిలపక్షం నాయకులు సాబీర్‌పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ రావిరాంబాబు, శ్రీనువాస్‌రెడ్డి, పి.మహేష్, కొండెటి అజయ్‌కుమార్, బొందుగుల శ్రీధర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడారు.

స్థలం విషయమై వనమా మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లాఅహ్మద్‌కు ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం మున్సిపల్ అదికారులు వెనుదిగారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పాల్వంచరూరల్: రైతులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను నిరంతరంగా సరఫరా చేస్తున్న సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆదివారం పాల్వంచ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ వద్ద పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, భువన సుందర్‌రెడ్డి, వెంకటరమణ, జనార్దన్‌రెడ్డి, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన యువకులతో టీఆర్‌ఎస్ నాయకులు

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెంకు చెందిన పలువురు యువకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం రైటర్‌బస్తీలోని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో క్యాంప్ ఇన్‌చార్జ్ కోదమసింహం పాండురంగాచార్యులు, లక్కినేని వెంకటసాయి కృష్ణల ఆధ్వర్యంలో పలువురు పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో అడగర్ హుస్సేన్, నవీన్, రాజేష్, శ్రావణ్‌కుమార్, దుర్గా ప్రసాద్‌లు చేరారు.

రాత పరీక్ష ఫలితాలు ప్రకటించాలి

సింగరేణి(కొత్తగూడెం): డిసెంబర్ 30న నిర్వహించిన జమేదార్ రాత పరీక్ష ఫలితాలను వెంటనే ప్రకటించాలని ఏఐటీయూసీ కార్పొరేట్ కార్యదర్శి వంగా వెంకట్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మెరిట్ లిస్ట్ విడుదలలో జాప్యం జరిగితే అవకతవకలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రామయ్యకు ఘనంగా రాపత్తు సేవ



వన విహార మండపంలో రాపత్తు ఉత్సవం

భద్రాచలం: రామయ్యకు రాపత్తు ఉత్సవాన్ని అర్చకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ప్రత్యేక పల్లకిపై ఊరేగింపుగా వన విహార మండపానికి తీసుకెళ్లారు. అక్కడ స్వామి వారికి పుణ్యాహవచనం, మంగళాశాసనం తదితర పూజలు చేశారు. వన విహార మండలానికి విచ్చేసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం, స్వామి వారిని ఊరేగింపుగా ఆలయానికి తిరిగి తీసుకొచ్చారు.

రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం: శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం స్వర్ణ పుష్పాలతో అర్చకులు ఘనంగా పూజలు ఘనంగా జరిపించారు. ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్నపన తిరుమంజనం జరిపించారు. గర్భగుడిలో స్వామి వారికి తెల్లవారుఝామున సుప్రభాత సేవ, ప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. స్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజల అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపానికి తీసుకొచ్చారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ఆలయం ముందు భక్తుల రద్దీ దృశ్యం

పాల్వంచరూరల్: పెద్దమ్మ తల్లికి అర్చకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారిని పూలమాలలతో అర్చకులు అలంకరించి సహస్ర నామార్చన, అభిషేక పూజలు జరిపారు. ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాసరావు, చైర్మన్ కోడి బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

తిరుప్పావై ప్రవచనం

భద్రాచలంటౌన్: పట్టణంలోని కల్యాణ మండపంలో రోడ్డులోగల శ్రీ రుక్మిణీ సమేత శ్రీ కృష్ణాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు భక్తులను అలరిస్తున్నాయి. పట్టణానికి చెందిన ప్రముఖ కవయిత్రి, 'అభినవ మొల్ల' బిరుదాంకితురాలు డాక్టర్ చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ.. ధనుర్మాసం ప్రారంభం నుండి ఆఖరు వరకు తిరుప్పావై ప్రవచనాన్ని ఇస్తారు. ఆదివారం 16 పాశురం విశిష్టతను ఆమె వివరించారు. ఈ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆళ్వార్ ప్రబంధ కమిటీ నిర్వహిస్తోంది.

ఆదివాసీల దీక్షలపై నిర్లక్ష్యం తగదు



దీక్ష శిబిరంలో ఖాదర్ బాబా తదితరులు

చర్ల: మండలంలో ఆదివాసీలు చేస్తున్న దీక్షలను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మానవ హక్కుల వేదిక ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాదర్‌బాబా అన్నారు. మండలంలోని లింగాపురం నుంచి జీపీపల్లి వరకుగల ప్రభుత్వ భూములను గిరిజనులకు పంచాలన్న డిమాండుతో గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చర్లలోని అంబేద్కర్ సెంటర్‌లో సాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 84వ రోజుకు చేరాయి. ఈ దీక్ష శిబిరాన్ని వేదిక నాయకులు ఆదివారం సందర్శించారు. వారు మాట్లాడుతూ.. భూస్వాముల ఆధీనంలోగల వందల ఎకరాలను ప్రభుత్వం స్వాధీనపర్చుకుని గిరిజనులకు పంచాలన్న ఆదివాసీల డిమాండును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ డిమాండుపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే చట్టపరంగా పోరాడతామన్నారు. కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు దాగం ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకటనర్సయ్య, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాలయం సత్యనారాయణ, నాయకుడు ఇర్పా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక గృహ సముదాయం.. ఆంజనేయంతోనే సాధ్యం

- నిర్మాణ రంగంలో దూసుకుపోతున్న గరికపాటి ఆంజనేయప్రసాద్
- నవ నాగరికతకు మారు పేరు సింహాద్రినగర్

ఖమ్మంరూరల్: నగరం చెంతనే ఉన్న ఖమ్మం రూరల్ మండలంలోని అనేక గ్రామాల్లో రియల్ వెంచర్లును అధునాతన హంగులతో నిర్మించి, విజయవంతంగా పూర్తి చేసి రూరల్ ప్రాంతాన్ని ఖమ్మం నగరానికి దీటుగా ఒక అందమైన సీటిగా సమిష్టి కృషితో తీర్చిదిదుతున్నామని వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్ గరికపాటి ఆంజనేయ ప్రసాద్ అన్నారు. రూరల్ ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ రంగం లో తమదైన ముద్రతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. కాలుష్యం లేకుండా, పచ్చదనంతో కూడిన ప్రశాంతమైన వాతావరణంలో సొంత ఇల్లు కావాలని కోరుకునే మధ్యతరగతి, పేద వర్గాలకు అందుబాటు ధరల్లో ఇళ్లను అందిస్తున్నామన్నారు. నగరానికి ఆనుకుని ఉన్న రూరల్ మండలంలోని నాయుడుపేట, బైపాస్‌రోడ్డు, పెద్దతండా, సత్యనారాయణపురం,వరంగల్ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో ఆధునిక హంగులతో.. విశాలమైన రహదార్లు, డ్రెయిన్లు, విద్యుత్ సౌకర్యం, కాంపౌండ్ వాల్, సోలార్ లైటింగ్, పటిష్టమైన సెక్యూరిటీ సౌకార్యలతో కూడిన ఇళ్లను కట్టిస్తున్నట్లు వివరించారు. విజయవాడ వంటి మహానగరంలో అపార్ట్ మెంట్‌లను నిర్మించి వినియోగదారుల మన్ననలు పొందామన్నారు. ప్రస్తుతం ఖమ్మంలో కూడా నాణ్యమైన, సౌకర్యవంతమైన ఇళ్లను నిర్మిస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నామన్నారు.



గరికపాటి ఆంజనేయప్రసాద్

సామాజిక సేవలో..

మాతోపాటు మాతో పనిచేసే వారు కూడా బాగుండాలని, కేవలం డబ్బు సంపాదన మాత్రమే పరమావధి కాకుండా.. పేద విద్యార్థులకు, నిరుద్యోగులకు చేయూతతో అనేక సామాజిక, దైవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గరికపాటి ఆంజనేయప్రసాద్ తెలిపారు. రైతులతో, వ్యాపారస్తులతో సత్సంబంధాలను నెరుపుతున్నామని, ఉన్న దాంట్లో ఇతరులకు సహాయం చేయడం తమకు అలవాటన్నారు. సమాజానికి ఉపయోగపడే విషయాలలోతాను ముందుంటానని చెప్పారు. తాము నిర్వహిస్తున్న వెంచర్లలో అనేకమంది ఉపాధి పొందుతున్నారని వివరించారు. అన్ని విభాగాల్లో కలిపి సుమారు 5 వందల మందికి పైగా పని కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే పేద పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో వారికి విద్యలో చేయూతను అందిస్తున్నామని చెప్పారు.

నయా జోష్

- ఉత్సాహాన్ని నింపిన వేడుకలు
- నూతన ఏడాదికి స్వాగతం పలికిన జిల్లా ప్రజలు
- కేక్‌లు కట్‌చేసి, కేరింతలు కొడుతూ గడిపిన యువత

అయ్యప్ప టవర్స్‌లో నూతన సంవత్సర సంబరాలు



కొత్తగూడెం: నూతన సంవత్సర వేడుకలు యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.. కొన్నిరోజులుగానే వేడుకల నిర్వహణపై ప్రణాళిక రూపొందించుకుని ఆదివారం సాయంత్రం నుంచి నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు డీజేలు, నృత్యాలతో సందడిగా గడిపిన ప్రజలు 12 గంటల సమయంలో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్‌చేస్తూ, కేరింతలు కొడుతూ ఆనందోత్సాహాలతో గడిపారు. ముఖ్యంగా యువత ద్విచక్రవాహనాలపై రోడ్లమీద రియ్యున తిరుగుతూ సందడి చేశారు. అనేక ప్రాం తాల్లో సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకుని మ్యూజిక్‌కు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో మునిగిపో యారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అర్ధరాత్రి వరకు వేచి చూశారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొన్ని సంస్థలు ఈవెంట్‌లను ఏర్పాటు చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాయి.





హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేక్ కట్‌చేస్తున్న చిన్నారులు (ఇన్‌సెట్) ఫ్యాషన్‌షో

అడవుల సంరక్షణతోనే సమాజాభివృద్ధి

సీసీఎఫ్ రాజారావు

భద్రాచలం: అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు అడవులను సంరక్షించటం ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడినట్లేనని ఆ శాఖ జిల్లా ఛీఫ్ కన్జర్వేటర్ రాజారావు అన్నారు. దుమ్ముగూడెం రేంజ్ అధికారి దీకొండ వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజారావు మాట్లాడుతూ 37 సంవత్సరాలుగా దీకొండ వెంకటేశ్వర్లు అటవీశాఖలో పనిచేస్తూ ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని పొందటం ఎంతో అభినందనీయమన్నారు.



మాట్లాడుతున్న రాజారావు

అటవీశాఖలో పనిచేయటం ఎంతో కష్టంతో కూడుకున్నదని, అటువంటి వృత్తిని ఇష్టంగా భావించి అడవుల సంరక్షణలో అధికారులు, సిబ్బంది కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవులను కాపాడితేనే, భావి తరాలకు భవిష్యత్ ఉంటుందని ఈవిషయంలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలన్నారు. పదవీ విరమణకు సంబంధించిన అన్ని రకాల బెనిఫిట్స్ ప్రభుత్వం పరంగా సకాలంలో అందించేలా తన వంతు కృష్టి చేస్తానన్నారు. ఎమ్మెల్యే సున్నం రాజయ్య, జిల్లా అటవీ అధికారి అధికారి శివాల రాంబాబు, సూర్యాపేట డీఎఫ్ఓ ప్రవీణ, జిల్లాలోని వివిధ డివిజన్‌లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ 'సాక్షి'గా ఉదయిస్తా...



సూర్యాస్తమయ సుందర దృశ్యం

ఈ సూర్యాస్తమయం రేపటి నూతన ఏడాదికి నాంది.. కొత్త లక్ష్యాలకు.. కొంగొత్త ఆశలకు స్వాగతం పలికే కొత్త ఏడాదిలో ఉదయించేందుకు అస్తమయమవుతున్నాడు భానుడు. భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదీతీరంలో సూర్యాస్తమయ సుందర దృశ్యాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

\- 'సాక్షి' ఫొటో జర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

నూతన సంవత్సరం(2018)లో ఆశలు నెరవేర్చాలని, హామీలను అమలు చేయాలని సింగరేణి కార్మికులు కోరుతున్నారు. 2017లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారసత్వ ఉద్యోగాల(కారుణ్య) నియామకాలు చేపట్టాలని, సొంతింటి కల నెరవేర్చాలని, సంక్షేమంపట్ల శ్రద్ధ వహించాలని వేడుకుంటున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



ఆశలు నెరవేరాలి

కార్పొరేటు వైద్య సౌకర్యం కల్పించాలి



తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న యాజమాన్యం, మాపిల్లల పెళ్లయ్యేంతవరకు కూడా వారికి వైద్య సౌకర్యం అందేలా చూడాలి. ఉన్నత చదువులు చదివే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్థికంగా కుంగిపోవాల్సి వస్తోంది. కార్మికుల పిల్లలకు రెండో కాన్పు ఉచితంగా చేస్తున్న యాజమాన్యం పుట్టిన చిన్నారులను వైద్యం అందించక బయటకు పంపిస్తోంది.

– జక్కుల దామోదర్‌రావు, ఈపీ ఫిట్టర్, రామగుండం–3 ఏరియా

వేజ్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి



రోడ్డు ప్రమాదంలో కింద పడి గాయాలపాలయ్యాను. చికిత్స పొంది వచ్చాక ఈపీ ఆపరేటర్ నుంచి జనరల్ మజ్దూర్‌గా డిజిగ్నేషన్ ఇచ్చారు. దీంతో ప్రతినెలా రూ. 20వేల వేతనం తక్కువగా వస్తోంది. ఇలాంటి విధానాన్ని ఎత్తివేసి వేజ్ ప్రొటెక్షన్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి.

– కొండిళ్ల రాజమల్లు, జనరల్‌మజ్దూర్, రామగుండం–2 ఏరియా

సమస్యల పరిష్కారంపై దృష్టి నిలపాలి



1947 పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తారు. కానీ సింగరేణిలో అలా జరగడం లేదు. అందువల్లనే ఇటీవల యాజమాన్యం ప్రత్యేకంగా 'గ్రీవెన్స్ డే' పేరుతో కార్యక్రమం చేపట్టి ఫిర్యాదులను స్వీ కరించింది. కార్మికుల నుంచి ఫిర్యాదులను నిరంతరం స్వీకరించాలి. కార్మికులు, యూనియన్లతో పారిశ్రామిక సంబంధాలను మెరుగుపర్చుకోవాలి. కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోవాలి. కొత్త ఏడాది యాజమాన్యం దృష్టి పెట్టాలి.

– మేరుగు రాజయ్య, ఫిట్టర్, ఎంటీసీపీ, రామగుండం–1 ఏరియా

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



సింగరేణిలో రోజురోజుకూ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. ఉత్పత్తి లక్ష్యం మాత్రం పెరుగుతోంది. తక్కువ సంఖ్యలో మేమున్నా ఉత్పత్తి లక్ష్యాలను మొక్కవోని ధైర్యంతో సాధిస్తున్నాం. నూతన సంవత్సరంలో కార్మికుల చిరకాల కోరికైన సొంతింటికలను నెరవేర్చాలి. వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించాలి. సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని కుటుంబ సభ్యులందరికీ అందించాలి.

– బొప్పిశెట్టి సత్యనారాయణ, వెల్డర్, మెయిన్‌వర్క్‌షాప్, కార్పొరేట్ ఏరియా

వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి



నూతన సంవత్సరంలోనైనా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి. గత 19 సంవత్సరాలుగా నిలిచిపోయి 2016 లో మళ్లీ తెరమీదికి వచ్చాయి. కానీ ఇప్పటిదాకా అమలు చేయడంలేదు. కనీసం ఈ సంవత్సరమైనా అమలు చేయాలి. కార్మిక కు టుంబాలు అవస్థ పడుతున్నాయి. యాజమాన్యం ఎస్‌ఎల్‌పీ అమలుచేసినట్లుగానే వారసత్వ ఉద్యోగాలు (కారుణ్యనియామకాలు) వీలైనంత త్వరగా ఇవ్వాలి.

–ఎండీ హనీఫ్, జనరల్ మజ్దూర్, వీకే–7షాఫ్ట్, కొత్తగూడెం ఏరియా

ఇల్లెందుకు పూర్వవైభవం తీసుకురావాలి



సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందు ఏరియాలో ప్రభుత్వం నూతన బొగ్గుబావులను త్వరితగతిన ప్రారంభించి పూర్వ వైభవం తీసుకురావాలి. గుండాల మండలం ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు అనేకంగా ఉనట్లు యాజమాన్యం గుర్తించిన విషయం విదితమే. ఆయా ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం అందించి వెంటనే గనులను ప్రారంభించాలి. నూతన గనులు వస్తేనే ఇల్లెందు ఏరియాకు మంచి భవిష్యత్ ఉంటుంది.

–సముద్రాల లక్ష్మణ్‌రావు, స్టోర్స్ కార్మికుడు, ఇల్లెందు ఏరియా

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): కొత్త సంవత్సరంలో సింగరేణి మరిన్ని విజయాలు సాధించనుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నడిమిట్ల శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. యాజమాన్యం కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనుందని వివరించారు. సింగరేణీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 3 ఏళ్లలో సగటున 3 శాతం వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న 5 ఏళ్లకాలంలో సింగరేణి 850 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుందని వివరించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్‌ఎఫ్ సాధిస్తూ డిసెంబర్ నెలలో జాతీయస్థాయిలో 4వస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ఒరవడితో 2017–18 ఆర్థిక సంవత్సర వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషిచేయాలని కోరారు.

ఆస్పత్రులకు ఔట్‌సోర్సింగ్ పోస్టులు..

295 పారామెడికల్ ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సంస్థలోని ఏరియా ఆస్పత్రుల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో సిబ్బందిని భర్తీ చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇప్పటి వరకు సింగరేణిలోని అన్ని భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు, కాలనీల్లో మాత్రమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. సింగరేణివ్యాప్తంగా ఇప్పటికే ఉపరితల పనులతోపాటు భూగర్భ గనుల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పలు పనులు చేపడుతున్నారు. వాహనాల వినియోగం, పారిశుద్ధ్య పనులు, గెస్ట్ హౌస్‌ల నిర్వహణ, సివిల్ పనులు, ఓబీ వెలికితీత తదితర పనులను ఇప్పటికే సింగరేణి సంస్థ ప్రైవేట్ రంగానికి అప్పగించగా ఔట్‌సోర్సింగ్ విధానంతో పనులు చేపడుతున్నారు. గతంలో సింగరేణి ఆస్పత్రుల్లో ప్రైవేట్ సిబ్బందితో పనులు చేయించగా కార్మిక సంఘాల జోక్యంతో నిలుపుదల చేసింది. తాజాగా సింగరేణి వ్యాప్తంగా 295 మంది పారామెడికల్ సిబ్బందిని ప్రధాన ఆస్పత్రులలో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. 128 మంది స్టాఫ్ నర్సులు, 15 మంది ల్యాబ్‌టెక్నీషియన్‌లు, 80 మంది వార్డు బాయ్‌లు, 45 మంది ఆయాలు, 10 మంది ఈసీజీ, టుడీఈకో, టీఎన్‌టీ, హోల్డరు టెక్నీషియన్‌లు, నలుగురు డయాలసిస్ టెక్నీషియన్‌లను, 8 మంది బ్లడ్ బ్యాంక్ టెన్నిషియన్‌లు, ఏడుగురు వెంటిలేటర్ టెక్నిషియన్లను నియమించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానించింది.

వేతనాలు ఇలా..

295 మందికి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఇచ్చిన జీఓ ప్రకారం వీరందరికి జీతాలు ఇవ్వనున్నారు. స్టాఫ్ నర్సులకు రూ. 20వేలు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఈసీజీ, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, వెంటిలేటర్ టెక్నీషియన్‌లకు రూ. 15వేలు, వార్డు బాయ్, ఆయాలకు రూ. 12వేల చొప్పున జీతాలు ఇవ్వనున్నారు. సంవత్సర కాలానికి రూ. 6.50 కోట్లతో ఈ టెండర్లు పిలిచారు. జీజేఆర్ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ, గార్డ్స్ మెనేజ్‌మెంట్ సర్వీసెస్, ఎస్‌ఎస్‌వీ క్రియేషన్ సంస్థ టెండర్లు వేశాయి.

3,157 మందికి ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్లు


కార్మికులకు నూతన సంవత్సర కానుక

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం కార్మికులకు నూతన సంవత్సర కానుకగా సర్వీస్ లింక్‌డ్(ఎస్‌ఎల్‌పీ) ప్రమోషన్ ఇచ్చింది. భూగర్భ గనుల్లో పనిచేసేవారికి ప్రతీ ఏడు సంవత్సరాలకు ఒకసారి, సర్ఫేస్‌లో పనిచేసేవారికి ప్రతీ ఎనిమిదేళ్లకోసారి ఈ పదోన్నతులు ఇస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లోని 3,157 మంది కార్మికులకు ప్రమోషన్ కల్పిస్తూ ఆదివారం యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేసింది.

ఏరియా	ప్రమోషన్ పొందిన కార్మికుల సంఖ్య
కొత్తగూడెం కార్పొరేట్	63
కొత్తగూడెం ఏరియా	188
మణుగూరు	136
ఇల్లెందు	83
రామగుండం–1	400
రామగుండం–2	170
రామగుండం–3	235
భూపాలపల్లి	490
శ్రీరాంపూర్	1040
మందమర్రి	272
బెల్లంపల్లి	80
మొత్తం	3,157



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.



పట్టాలెక్కని పల్లె ప్రగతి


నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

కేటాయింపులు ఉన్నా..

రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..


హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..

రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజిపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజిపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంటలో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



మన కొత్తగూడెం
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | జనవరి | 1 | 2018

వెండితెర



తెలుగు:
ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), **లచ్చి:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **జవాన్:** దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), **ఖాకీ:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **సప్తగిరి ఎల్ఎల్‌బీ:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **గృహం:** వేణుగోపాల్ (పాల్వంచ), **లండన్ బాబులు** శాంతి, (పాల్వంచ), **తొలి పరిచయం:** పరమేశ్వరి (కొత్తగూడెం)

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



సూపర్‌బజార్(కొత్తగూడెం): క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కూనంనేని



కొత్తగూడెం: క్యాలెండర్‌లు ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కూలీలైన్‌లో ఉన్న వీరభద్రయ్య సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, నాయకులు నరాటి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, కౌన్సిలర్లు మునిగడప వెంకటేశ్వరరావు, వై ఇందిర, నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, జెడి చంటి, మహంకాళి బిక్షపతి, ఎం. వీరభద్రం, కె.వీరభద్రం, వెంకట్వేర్లు, రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీలు, వాల్‌పోస్టర్లు...

కొత్తగూడెం: తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నూతన సంవత్సర డైరీలు, వాల్‌పోస్టర్లను ఆదివారం ఆ సంఘ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.పూర్ణచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు ఎం.రామాచారి, ప్రధాన కార్యదర్శులు బి.ముత్తయ్యలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదరావు, హనుమంతు, సత్యనారాయణ, మాధవరావు, మాధవరెడ్డి, భాస్కర్‌రావు, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పాల్వంచరూరల్: స్థానిక కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 2018 క్యాలెండర్‌ను ప్రముఖ న్యాయవాది వట్టికొండ సురేష‌బాబు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా ఉండాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఆధ్యక్ష, కార్యదర్శులు రావూరి నాగేశ్వరరావు, సాదినేని కోటేశ్వరరావు, ప్రముఖవైద్యులు రాఘవేంద్రరావు, సూర్యదేవర రామారావు, కిలారు నాగేశ్వరరావు, కట్టా రామలింగేశ్వరరావు, కట్ల శ్రీనివాసరావు, హరి సత్యనారాయణ, చలపతిరావు, వంకాయలపాటి మురళీకృష్ణ, సర్వనేని చందర్‌రావు, చావా జగన్మోహన్‌రావు, నెహ్రూ, కిలారు పురుషోత్తమరావు, కాపా కృష్ణమోహన్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచరూరల్: కమ్మసేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కొత్తగూడెంఅర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా తాగి వాహనాలు నడిపే వారి కోసం డీఎస్పీ అలీ ఆదేశాల మేరకు ఆదివారం వాహనాల తనిఖీల కార్యక్రమం జరిగింది. రామవరంలో మధ్యాహ్నం తనిఖీలు నిర్వహించారు. ఇల్లెందు క్రాస్ రోడ్డు, మొర్రేడు వాగు బిడ్జి, గణేష్‌టెంపుల్ ఏరియా, సూపర్‌బజార్, పోస్టాఫీసు సెంటర్ ఏరియాల్లో పోలీసులు పది బృందాలుగా ఏర్పడి రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహించారు.

రంగులకు గిరాకీ



రంగులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

జూలూరుపాడు: మండలంలోని ప్రజలు 2017 సంవత్సరానికి వీడ్కోలు చెప్పుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలు ఆదివారం రాత్రి జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైనారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వ్యాపారులు ప్రధాన రహదారికి ఇరువైపులా కేక్ స్టాల్స్, స్వీట్ స్టాల్స్, రంగుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. దీంతో వాటిని కొనుగోలు చేసేందుకు స్టాల్స్ వద్ద యువకులు, మహిళలు, పిల్లలు బారులు తీరారు. అదే విధంగా మద్యం దుకాణాల వద్ద మద్యం ప్రియులు, యువకులు బారులు తీరడంతో రద్దీ నెలకొన్నది.

ఫీజు రీయింబర్స్‌మెంటును తక్షణమే విడుదల చేయాలి

జూలూరుపాడు: ఫీజు రీయింబర్స్‌మెంటును తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే.చాంద్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయి రూ.1532 కోట్లు ఉన్నాయన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఖాసీం, నవీన్, నాయకులు సుమన్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ



మాట్లాడుతున్న రాజుగౌడ్

పాల్వంచరూరల్: తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఆదివారం పాండురంగాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి నరేష్‌బాబుగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బండి రాజుగౌడ్ కార్డులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. గుర్తింపు కార్డు ఉన్న ప్రతి గౌడ కులస్తుడికి ప్రమాద బీమా వర్తింప జేసే విధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంద శ్రీరాములు గౌడ్, స్థానిక గౌడ నాయకులు బొల్లగాని రుక్మాంగధర్ గౌడ్, ఇటికాల వీరస్వామి, ఉస్సేన్, గురవయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రం

పాల్వంచరూరల్: అయ్యప్ప మాలధారణ ఎంతో పవిత్రమైందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక బొల్లోరిగూడెంలోని రామాలయంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 41 రోజుల పాటు అయ్యప్పస్వాములు భక్తిశ్రద్ధలతో కఠోర దీక్షలు చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన దాంట్లో కొంత దానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సత్తెనపల్లి వెంకన్న, రాందాస్, మహిపతిరామలింగం, కొత్వాల సత్యనారాయణ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి వనమా

Zone Guide

నేడు హనుమాన్ చాలీసా

కొత్తగూడెంటౌన్: రామవరం గోధుమవాగువద్ద ఉన్న శ్రీ హనుమాన్ ఆలయంలో సోమవారం 12 గంటలపాటు హనుమాన్ చాలీసా పూజా కార్యక్రమ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు హనుమత్‌సేవా సమితి సభ్యులు చిరంజీవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

13న జిల్లా కమిటీ ఎన్నిక

కొత్తగూడెంరూరల్: తెలంగాణ విభిన్న కళాకారుల సంఘం జిల్లా కమిటీ ఎంపిక జనవరి 13న స్థానిక ఐఎంఎ హాల్‌లో జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేదర వెంకటముత్యం తెలిపారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లిలో సంఘం అత్యవసర సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ 13న సంఘ ఆవిర్భావం సందర్భంగా జిల్లా కమిటీ ఎంపిక జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కళాకారులు అందరూ హాజరై సభను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో బానోతు రమా, నునావత్ హేమ్లానాయక్, ఇలంగి మల్లేష్, మురళి, చంద్రు, రఘునాథ్, లక్ష్మయ్య, బాబు, శ్రీనివాస్, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండరెడ్లకు సామగ్రి పంపిణీ



కొండరెడ్లకు పంపిణీ చేసే సామగ్రితో సభ్యురాలు

కొత్తగూడెంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని భైరవ గుట్టపై నివాసముంటున్న కొండరెడ్లకు కొత్తగూడేనికి చెందిన కొంత మంది టీంగా ఏర్పడి ప్రతి సంవత్సరం వారికి కావలసిన వస్తువులను జనవరి 1న పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం వారికి వస్తువులు పంపిణీ చేయనున్నారు. వంద గొడుగులు, వంద ఆయిల్ ప్యాకెట్స్, దోమతెరలు, దుస్తులు, బియ్యం పంపిణీ చేయనున్నారు. కొండరెడ్లకు సహాయం చేసే బృందంలో ఆర్గనైజర్ రామకృష్ణ, సహాయక బృందం సభ్యులు గుంటూరు రమాదేవి, కావూరి పద్మ, రాధాకృష్ణ, కె.భారతి ఉన్నారు.

మొక్కలతో స్వాగతం




మొక్కలతో ఏర్పాటుచేసిన 2018 అంకెలు

కొత్తగూడెంటౌన్: నూతన సంవత్సరానికి వినూత్న రీతిలో స్వాగతం పలికారు విశ్వనాథకాలనీకి చెందిన సీతాకుమారి. తన నివాసగృహంలో 2018 అంకెల రూపంలో మొక్కలు పెంచి ఆకర్షణీయంగా రూపొందించారు. దీనితోపాటు పర్యావరణ పరిశుభ్రత, పచ్చదనం నినాదంతో ఇతర పలు మొక్కలతో లైటింగ్స్‌ను ఏర్పాటు చేసి కలర్‌ఫుల్‌గా మార్చారు. ఇలా తన ఇంటిముందు ఉంచిన పచ్చని మొక్కల ఆకారాలను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనపర్చారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana



TRANSPORTATION THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం '**Terrorisme**' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యాశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (**National Disaster Response Force**) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం '**Dusaster**' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత **7.0**గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం '**Tronada**' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల **177** కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం


గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి







పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.


లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.





పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





త్రికోణాలు: 28

మొదటి విడత 'ప్రక్షాళన' భేష్

జేసీ ఎం.రాంకిషన్



మాట్లాడుతున్న జేసీ రాంకిషన్

పాల్వంచరూరల్: సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లాలో తొలివిడత నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళన భేష్‌గా జరిగిందని, రెండో విడతలో కూడా ఇదే పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని పాత ఆర్డీఓ కార్యాలయంలో పాల్వంచ, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, సుజాతనగర్ మండలాల రెవెన్యూ అధికారులతో ప్రక్షాళనపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్ని గ్రామాల్లో ఎంత భూమి, ఎన్ని సర్వే నెంబర్లను పూర్తిచేశారని అడిగి తెలుసుకున్నారు. ఆయా రికార్డుల్లో కొన్ని సూచనలు, సలహాలను సంబంధిత అధికారులకు ఇచ్చారు. అదేవిధంగా రెండో విడతలో కూడా పారదర్శకంగా నిర్వహించాల్సి ఉంటుందని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులకు జేసీ సూచించారు.

కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన జేసీ

పాత ఆర్డీఓ కార్యాలయంలో జేసీ కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్లు, వీఆర్‌ఓల సమక్షంలో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కొత్త ఏడాదిలో విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ బి.గన్య, ఇతర మండలాలకు చెందిన తహసీల్దార్లు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ప్రతిభ

సూపర్‌బజార్(కొత్తగూడెం): రాష్ట్రస్థాయి ఈతపోటీల్లో ఉమ్మడిజిల్లా క్రీడాకారులు ప్రతిభచూపి పతకాలు సాధించారు. ఈనెల 29,30తేదీల్లో కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. 100,200, 400, 800మీటర్లలో, 1500మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో సీహెచ్ అభిలాష్(ఖమ్మం) బంగారు పతకాలు సాధించారు. 50 ఫ్రీస్టైల్‌లో బంగారు పతకం, 50 బట్టర్‌ఫ్లైలో వెండి పతకాన్ని డి.కళ్యాణ్(కొత్తగూడెం) కైవసం చేసుకున్నారు. 50, 100, 200 బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగంలో కాంస్యం, 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో వెండి పతకాన్ని కె.త్రిశాలి సాధించగా, రిలేలో ఆర్ సాయిధనుష్ కాంస్య పతకాన్ని సాధించారు. విజేతలను జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మొరిశెట్టి నరసింహం, కార్యదర్శి జి.హనుమంతరాజు, ట్రెజరర్ ఎంసీ పాస్‌నెట్, సహాయకార్యదర్శి ఆర్.నరహరి, సభ్యులు ఎంఏ సామ్యూల్, డి. రాజు, కోచ్ డి.రాంబాబు అభినందించారు.

బిందుసేద్యంపై జీఎస్టీ విధించొద్దు

మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతుల వినతి



తుమ్మలను సన్మానిస్తున్న పామాయిల్ రైతు సంఘం నాయకులు

దమ్మపేట: కేంద్ర ప్రభుత్వం బిందుసేద్యంపై విధించిన జీఎస్‌టీని తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రైతులు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విన్నవించారు. ఆదివారం లింగాలపల్లిలో వాడే లక్ష్మీనారాయణ నివాసంలో వారు తుమ్మలను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలను వివరించారు. పామాయిల్ తోటల మధ్య నుంచి విద్యుత్ లైన్లు వెళ్లటం వల్ల గెలలు, మట్టలను నరికే సమయాల్లో ఇబ్బంది కలుగుతోందన్నారు. తుమ్మల స్పందిస్తూ.. జీఎస్‌టీ విషయం రాష్ట్ర పరిధిలో లేదని, దీనిపై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. విద్యుత్‌లైన్ల మార్పిడి విషయంపై ఆ శాఖ అధికారులతో చర్చిస్తానన్నారు. పామాయిల్ రైతులకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు. పామాయిల్ గెలల ధర నిర్ధారణ ఫార్ములాను ప్రభుత్వం ఖరారు చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మలను వారు ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. , కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శీమకుర్తి వెంకటేశ్వరరావు, రైతులు కాసాని వెంకటేశ్వరరావు, బండి పుల్లారావు, పొన్నగంటి వెంక య్య, దొడ్డా ప్రసాద్, తలసిల ప్రసాద్, కొల్లు వెంకటరమణ, కుంజా భాస్కర్, అల్లూరి బుజ్జి, కాసాని శేఖర్, గారపాటి కుటుంబరావు, సత్యన్నారాయణ, పోట్రు జగదీష్, శీమకుర్తి కేశవరావు తదితరులున్నారు. అనంతరం రైతులు తుమ్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో చంద్రకళకు పతకాల పంట



షాట్‌పుట్ వేస్తున్న చంద్రకళ

రాష్ట్రస్థాయి పోటీల్లో ఐదు బంగారు పతకాలు కైవసం...

అశ్వాపురం: ఈ నెల 29, 30 తేదీల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన ఐదో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన మోర్వినేని చంద్రకళ సత్తాచాటింది. ఏకంగా ఐదు బంగారు పతకాలను కైవసం చేసుకుని జాతీయస్థాయికి ఎంపికైంది. 40 సంవత్సరాల కన్నా ఎక్కువ కేటగిరి విభాగంలో డిస్కస్‌త్రో, షాట్‌పుట్, హ్యామర్ త్రో, జావెలిన్‌త్రో పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచింది. 4..100 రిలే పోటీల్లో రెండో స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించింది. ఫిబ్రవరి 21నుంచి 25వరకు బెం గళూరులో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈమె గతంలో 3వ తెలంగాణ మా స్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో కూడా ఐదు బంగారు పతకాలు సాధించడం గమనార్హం. డిసెంబర్ 17న కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి పోటీ ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికైంది.

జిల్లాకు 35 మెడల్స్..

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటి 35 పతకాలను వివిధ విభాగాల్లో సాధించారు. 21మంది క్రీడాకారులు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి బంగారు 14, వెండి 13, కాంస్య 08 పతకాలను సాధించారు. ఈ పోటీల్లో 35 సంవత్సరాల నుంచి వంద సంవత్సరాలలోపు వారు పాల్గొన్నారని జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.గోపిచంద్, వైస్ ప్రెసిడెంట్లు చల్లగుండ్ల నాగయ్య, ఎం.చంద్రకళ, జనరల్ సెక్రటరీ సముద్రాల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు పర్సామోహన్, జీవీవీ ప్రసాదరెడ్డి, జి.తారాసింగ్, ట్రెజరర్ చల్లగుండ్ల కృష్ణయ్య తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికి 14 మంది ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలు ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు బెంగళూరులో జరుగనున్నాయని జనరల్ సెక్రటరీ సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో సముద్రాల శ్రీనివాస్, ఆర్.రామకోటేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, పర్సామోహన్, కె.కన్నయ్య, ఎస్.నాగిరెడ్డి, కె.భద్రయ్య, ఎం.చంద్రకళ, వి.నాగలక్ష్మి, వి.కోటయ్య, పి.శ్రీనివాసరావు, ఇ.బాలరాజు, కె.గోపీ, వరప్రసాద్, వై.శ్రీనివాసరావు ఉన్నారు.

అందని సురక్షిత నీరు

మూలన పడిన జల'మణి' పథకం ● పట్టించుకోని ఆర్‌డబ్ల్యూఎస్, విద్యా శాఖ



కొత్త నారంవారిగూడెంలో పని చేయని పథకం



ఆరుబయట పడేసిన జలమణి వాటర్ ట్యాంక్

జలమణి పథకం వివరాలు	
ప్రభుత్వ పాఠశాల సంఖ్య	04
ఆధారపడిన విద్యార్థులు	1200మంది
పథకం ప్రవేశపెట్టింది	2009లో
నిర్వహణ బాధ్యత	ఆర్‌డబ్ల్యూఎస్‌కు
ప్రస్తుతం పథకం తీరు	మూలనపడింది

అశ్వారావుపేటరూరల్:

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు శుద్ధజలం అందని ద్రాక్షగానే మిగిలింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన తాగునీటి అందిచాలనే ఉద్దేశంతో దాదాపు ఎనిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం జలమణి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అమలు చేసేలా ఆదేశించగా కొన్నేళ్లకే పథకం మూలనపడింది. ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పథకం కోసం ఖర్చు పెట్టిన నిధులు కుడా వృథా అయ్యాయి. మండల పరిధిలోని కొత్త నారంవారిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, మామిళ్ల వారిగూడెం, అచ్చుతాపురం, అశ్వారావుపేటలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం జలమణి పథకం ద్వారా జలశుద్ధి యంత్రాలను 2009వ సంవత్సరంలో మంజూరు చేసి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా విద్యార్థులకు సురక్షితమైన నీటిని అందించే బాధ్యతను గ్రామీణ నీటి సరఫరా అధికారులకు అప్పగించగా మొదటి రెండేళ్ల వరకే అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయగా, మామిళ్లవారిగూడెం, అచ్యుతాపురం ఉన్నత పాఠశాలలో, కొత్త నారంవారి గూడెం ప్రాథమిక పాఠశాలలో కేవలం ఏడాది మాత్రమే పనిచేశాయి. ఆ తర్వాత జలమణి పరికరాలు ఉన్నప్పటికి ఆవి మూలనపడి ఉన్నాయి. కొన్ని చోట్ల యంత్రాలు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందడం లేదు. విద్యార్థులంతా తాగునీటి కోసం నిత్యం పాట్లు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు



అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం చిలకల గండీ ముత్యాలమ్మ తల్లి, గోగులపుడి అటవీ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాల్లో ఆదివారం భక్తులు పూజలు చేశారు. తెల్లవారుజాము సమయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లకు వివిధ రకాల పూజలు చేసి, అభిషేకాలు నిర్వహించారు. అలాగే అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. మొక్కులు చెల్లించుకొని తోటి భక్తులకు, బంధువులకు అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులకు ఆలయ ఈఓ నల్లమోతుల శేషయ్య ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.

'ఇందిరమ్మ' బిల్లులు చెల్లించాలి

అన్నపురెడ్డిపల్లి: ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు ఉమర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామంలో న్యూడెమోక్రసీ పార్టీ అనుబంధ సంఘం పీవైఎల్ గ్రామ మహా సభ సడియం నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా నాయకుడు ఉమర్ పాల్గొని మాట్లాడుతు నేటి యువతరం దేశానికి, ప్రజలకు సేవచేయాలని, గ్రామాల్లో జరుగుతున్న అవినీతిపై పోరాటం చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజలను మరుగుదొడ్లు నిర్మాణాలను చేపట్టాలని ప్రచారం చేస్తుందని నిర్మాణాలు పూర్తి చేసిన ప్రజలకు బిల్లులు చెల్లించడం లేదని, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేష్, సాయి, ముత్యాలు, వంశీ, వెంకటేష్ పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అన్నపురెడ్డిపల్లి: క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని చంద్రుగొండ జెడ్పిటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రెండు రోజులుగా అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, సత్తుపల్లి, ములకలపల్లి మండలాలకు చెందిన 16 జట్లు మధ్య పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొదటి విజేతగా నిలిచిన సత్తుపల్లి జేవీఆర్ జట్టుకు రూ.10116 నగదును, రెండో విజేత బెండాలపాడు జట్టుకు రూ.5116 నగదును కృష్ణారెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ అందించారు. కార్యక్రమంలో రాజాపురం ఎంపీటీసీ భీంరెడ్డి వెంకట్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ భీంరెడ్డి శ్రీనివాస రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234



వెండితెర



తెలుగు
ఎంసీఏ: సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

హృదయవిదారకం

మీనా, శ్రీనివాస్ మృతికి ఎమ్మెల్యే 'తాటి' నివాళి

అశ్వారావుపేట: దమ్మపేట శివారు నెమలిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హత్య, ఆత్మహత్యల మృతదేహాలను స్థానిక ఎమ్మెల్యే తాటి వెంకటే శ్వర్లు ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. ఆస్పత్రి మా ర్చురీ నుంచి కుక్కునూరుకు తరలిస్తున్న వనమా శ్రీనివాస రావు మృతదేహాన్ని, స్థానిక చిన్నంశెట్టి బజారులో మృతు రాలి ఇంటివద్ద మీనా ప్రవళ్లిక మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ప్రవళ్లిక తండ్రి శ్రీనివాసరావును ఓదార్చారు. ప్రవళ్లిక మృత దేహాన్ని చూసేందుకు బంధువులు భారీ సంఖ్యలో వచ్చారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట అధికార పార్టీ నాయ కులు, పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.





నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

సంక్షిప్తం

ప్రమాణ స్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న మహేశ్వరరావు

అశ్వారావుపేట: అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సమయమంతుల మహేశ్వరరావు, ఇతర సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక సత్యసాయి కల్యాణ మండ పంలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్



అశ్వారావుపేట: తుడుందెబ్బ జిల్లా అధ్యక్షు డుగా మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన మడకం ప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు ఆయన ఆదివారం తెలిపారు. ఆదివారం టే కులపల్లి మండలం లచ్చగూడెంలో జరిగిన సంఘ రాష్ట్రస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్య క్షుడు సోయం బాబూరావుచే నియామకం జరిగినట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అశ్వారావుపేటరూరల్: పురుగుల మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి మండలంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని కావడిగుండ్ల గ్రామానికి చెందిన ఎస్.శ్రీను కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమ నించిన కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా అశ్వారావుపేట సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స నిర్వహిస్తు న్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎస్సైకి శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ

ములకలపల్లి: స్థానిక ఎస్సై నాగరాజుకు సీఐగా పదోన్నతి పొందినందుకు ఆది వారం స్థానిక జెడ్పీటీసీ బత్తుల అంజి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. 5 నెలలుగా మండలంలో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారని కొని యాడారు. ఆయన వెంట సొసైటీ ఉపాధ్య క్షుడు పువ్వాల మంగపతి, పుష్పాల చంద రావు, మేకల వెంకన్న, ఊకంటి మధు సుదన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం వ్యాన్ బోల్తా

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఆసుపాక గ్రా మంలోని మూలమలుపు వద్ద భద్రాచలం నుంచి ఏపీలోని జంగారెడ్డిగూడేనికి పుచ్చ కాయల లోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఆదివారం తెల్లవారుజాము సమయంలో అదుపుతప్పి బోల్తా పడిపోయింది. తెల్లవారుజాము సమయంలో మంచు అధికంగా పడుతుండటంతో డ్రైవర్‌కు మూలమలుపు కని పించకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబు తున్నారు. వ్యాన్ అదుపు తప్పి పడిపోవడంతో వ్యాన్‌లో ఉన్న పుచ్చకాయలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో రూ.1లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు అంచన. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురేష్, క్లీనర్ శ్రీనులకు స్వల్ప గాయాలు కాగా, తృటిలో ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు.



మలుపు వద్ద అదుపుతప్పిన డీసీఎం వ్యాన్

తాగునీటి బోరుకు మరమ్మతులు

ములకలపల్లి: మండల పరిధిలోని సత్యంపేట గ్రామంలో డైరెక్ట్ పంపింగ్ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోంది. అయితే రెండు రోజుల క్రితం బోరు మరమ్మతులకు గురై గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ కీసర లక్ష్మి ఆదివారం మోటారుకు మర మ్మతులు చేపట్టారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.



మంచు దుప్పటి!

అశ్వారావుపేటరూరల్: దట్టమైన పొంగమంచు అశ్వారావుపేట, ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాలను కమ్మేస్తోంది. కొద్ది రోజులుగా మంచు తీవ్రత పెరిగిపోయింది. ఉదయం 9గంటల వరకు మంచు మంచు తెరలు తొలగకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బం దులుపడుతున్నారు. ఇక ద్విచక్రవాహనాలదారులు, ప్రయాణికుల ఇబ్బందులు వర్ణాతీతం.

గజగజ వణికేస్తున్నారు..

ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. గడిచిన పక్షం రోజులుగా చలి తీవ్రత మరింత పెరిగిపోవడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. తెల్లవారుజాము సమయం నుంచి రాత్రి వరకు చలి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలంతా గజగజ వణికిపో తున్నారు. చలి తీవ్రతను తట్టుకునేందుకు చలి మంటలు వేసుకుంటున్నారు.



చలి మంట వద్ద యువకులు ఉపశమనం పొందుతున్న దృశ్యం



దట్టమైన మంచుతో నిండిన వివేకానంద సెంటర్




పొగమంచులోనే బస్సు కోసం పడిగాపులు



పోలీస్ స్టేషన్‌ను పొగమంచు కమ్మేసిన దృశ్యం



ఇబ్బందులు పడుతున్న ద్విచక్రవాహనాదారులు



దారికనిపించక లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనాలు

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
మన భద్రాచలం
సోమవారం | జనవరి | 1 | 2018

నేడు అభయాంజనేయ స్వామివారికి..

రాపత్తు ఉత్సవం

భద్రాచలంటౌన్: పట్టణంలోని బ్రిడ్జిరోడ్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామివారి ఆలయంలో సోమవారం రాపత్తు ఉత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జీవీవీ సుదర్శనరావు, డాక్టర్ జయభారతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 5గంటలకు ఈ ఉత్సవం ప్రారంభమవుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా వారు కోరారు.

మన భద్రాచలం
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | జనవరి | 1 | 2018



వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
హలో
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
2 కంట్రీస్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

న్యూ ఇయర్ జోష్..



స్వీట్ దుకాణంలో సందడి (ఇన్‌సెట్) నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భద్రాచలంటౌన్: పట్టణంలో న్యూ ఇయర్ జోష్ ఆదివారం సాయంత్రం నుంచే కనపడింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువకులు, మహిళలు, చిన్నా, పెద్ద తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం చేసుకున్నారు. కాలనీలల్లో మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులు తీర్చిదిద్దారు. ప్రజలు మిఠాయిలు, కేక్‌లు కొనేందుకు ఆసక్తి చూపడంతో దుకాణాలు కిక్కిరిసి పోయాయి. అర్ధరాత్రి మహిళలు, యువతులు, పిల్లలు పాల్గొని నూతన సంవత్సరం వేడుకలను హుషారుగా జరుపుకున్నారు. అదేవిధంగా బాలికల డిగ్రీ వసతి గృహంలో విద్యార్థినులు న్యూయర్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ పాత ఏడాదికి వీడ్కోలు పలికారు. అర్ధరాత్రి 12గంటల తరువాత హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినదించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు.

డెంగీతో వివాహిత మృతి

పర్ణశాల: మండలంలోని సీతానగరంకు చెందిన వివాహిత ఎండీ హాబిజ బేగం (36) డెంగీ జ్వరంలో ఆదివారం మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎండి.సంసుద్దీన్‌తో పాటు అతని భార్య హాబిజ బేగం, కుమారుడు సహీంషాలు నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు. ముగ్గురినీ పరీక్షలు నిర్వహించిన వైద్యులు డెంగీ జ్వరంగా చెప్పారు. రెండు రోజుల చికిత్సల అనంతరం సంసుద్దీన్‌తో పాటు కుమారుడిగా జర్వం తగ్గగా అతని భార్య పరిస్థితి విషమంగా ఉండడంతో మేరుగైన వైద్యం కోసం విజయవాడ ఆప్పత్రికి తరలించి వైద్యం సేవలు అందిస్తుండగా ఆదివారం ఉదయం ఆమె మృతి చెందింది. మండలంలో డెంగీ జ్వరాలు ప్రబలకుండా వైద్యధికారులు శిబిరాలు ఏర్పాటు చేయలని ప్రజలు కోరుతున్నారు.

నాటకోత్సవాలను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్: పట్టణంలో జనవరి 2, 3 తేదీల్లో నిర్వహించనున్న వీధి నాటకోత్సవాలను, ధూం...ధాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పట్టణ సాహితీ వేత్తలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అభయాంజనేయ స్వామివారి పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జనవరి 2న మహకవి శ్రీశ్రీ రచించిన ''ప్రతిజ్ఞ'', దేవేంద్ర, శాంతారావులు రచించిన భారతమ్మ ఎక్కడ, అనే వీధి నాటకాలు ప్రదర్శింపబడతాయని, రెండవ రోజు ప్రజానాట్య మండలి రచించిన ''వీర తెలంగాణా'', రైతు సమస్యలపై ''రైతు'' అనే వీధి నాటికలు ప్రదర్శింపబడతాయని తెలిపారు. అభ్యుదయ, సామాజిక పాటలకు నృత్యాలు, ధూం..ధాం..పాటలు ఉంటాయన్నారు. అనంతరం వీధినాటకోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర, పట్టణ నాయకులు ఐవీ, గడ్డం స్వామి, తెలంగాణ సాహితీ నుంచి డాక్టర్ వీధుల రాంబాబు, పరిటాల విష్ణుమూర్తి, గ్రీన్ భద్రాద్రి నుంచి భూపతిరావు, ఆర్‌ఎస్ రావు, దుర్గాచారి, కె.కృష్ణ మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో లంబాడాలను తొలగించాలి

భద్రాచలంటౌన్: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదని ఆదివాసీ సంఘాల సమన్వయ కమి జేఏసీ చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక గిరిజన అభ్యుదయ భవనంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లంబాడాలు రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసీల రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారన్నారు. జాబితాలో తొలగింపుపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సొంది వీరయ్య, కొండరెడ్ల సంఘం అధ్యక్షుడు ముర్ల రమేష్, గోండ్వానా సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముర్రం వీరభద్రం, సంగం నాగేశ్వరరావు, ఆదివాసీ నాయకపోడు సంఘం గౌరవ అధ్యక్షుడు జగ్గం పుల్లయ్య, పూనెం కృష్ణ, శీలం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూకప్ విజేత భద్రాచలం

భద్రాచలంఅర్బన్: స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న నెహ్రూకప్‌లో ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఉదయం పోటీలో టింకు లెవన్ (భద్రాచలం), లయన్స్ లెవన్ (హైదరాబాద్) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టింకు లెవన్ (భద్రాచలం) జట్టు విజయం సాధించింది. టింకు లెవన్ (భద్రాచలం) జట్టులోని ప్రతిభ చాటిన క్రీడకారుడు వినయ్ గౌడ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఈ మ్యాచ్‌లో ప్రతిభ చూపిన వివిధ క్రీడాకారులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అదేవిధంగా మరో ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ జట్టుపై కోర్టు జట్టు విజయం సాధించింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పర్ణశాల: మండలంలోని బుర్రవేముల గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని వైట్‌నగరంకు చెందిన పాయం శ్రీను, ముర్మం రమేష్ ద్విచక్రవాహనంపై భద్రాచలం వైపు నుంచి లక్ష్మీనగరం వస్తుండగా బుర్రవేముల శివారు మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. దీంతో రమేష్ (20) అక్కడికక్కడే మృతి చెందగా శ్రీనుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహన సిబ్బంది గ్రామానికి చేరుకుని భద్రాచలం తరలించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్: తెలంగాణ ఉత్తమ ఉపాధ్యాయుల అసోసియేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర టెబుల్ క్యాలెండర్‌ను ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జడ్పీచైర్ పర్సన్ గడిపల్లి కవిత సమక్షంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆవిష్కరించినట్లు స్థానిక అసోసియేషన్ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కె.నరేందర్, కె.వర ప్రసాద్, బి.నాగులు నాయక్, జి.భూషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

5న ఉచిత కంటి వైద్యశిబిరం

భద్రాచలంటౌన్: పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అవోపా, లయన్స్‌క్లబ్, మారుతి నర్సింగ్ కాలేజ్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, వికాస తరంగిణి వారి సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 5న ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు చేస్తున్నట్లు మారుతి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎల్. కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రచారం చేసేందుకు ఏర్పాటు చేసిన వాహనాన్ని అయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. కళాశాల విద్యార్థినులు బూర్గంపాడు, అశ్వాపురం, మండలాల్లోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కంటి చూపు తక్కువగా ఉన్నవారిని గుర్తించి నమోదు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోయగం చేసుకోవాలని కోరారు. వైద్యుడు, నిర్వాహకులు సుబ్బరాజు, వై.సూర్యనారాయణ, రాజారెడ్డి, భానుప్రసాద్, బ్రహ్మరెడ్డి, ఎస్ఎన్‌వి రామారావు, చారుగుళ్ల శ్రీనివాస్, జి.వెంకటాచారి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లైవ్ సర్టిఫికెట్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్: ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఇతర పింఛన్ దారులకు బయోమెట్రిక్ విధానం ద్వారా లైఫ్ సర్టిఫికెట్స్ సోమవారం నుంచి అందజేయనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిందు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



మొక్కల పెంపకంతో ఆరోగ్యం


మొక్క నాటుతున్న ఎమ్మెల్యేపాయం, జెడ్పీటీసీ లత

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం: మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వల్ల భావితరాలకు ఆరోగ్యకర సమాజం ఏర్పడు తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సీతారాంపురం గ్రామంలో సీతా రామ ప్రాజెక్ట్ పనులు చేపడుతున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. సీతారాంపురం, గొందిగూడెం రహదారి వెంబడి మొక్కలు నాటి వాటికి ట్రీగార్డ్‌లు ఏర్పాటు చేశారు. అనంతరం సీతారాంపురంలోని మానవీయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకులు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడారు. అడవులు నరికివేయడం వల్ల వర్షాలు లేక కాలుష్యం పెరిగి ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా హరితహారం కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మొక్కలు భావితరాల వారికి ఫలాలు అందిస్తాయన్నారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ తోకల లత, మేఘా ఇంజనీరింగ్ సంస్థ జీఎం శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు తెల్లం వీరభద్రం, కారం శ్రీను, కందుల కృష్ణార్జున్ రావు, గజ్జల లక్ష్మారెడ్డి, ఓరుగంటి రమేష్, ఎస్‌కే.ఖదీర్, ఎస్‌కే.నయీం, చందూలాల్, సామ కృష్ణారెడ్డి, యక్కటి సత్యనారాయణరెడ్డి, పర్వత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విక్టరీ సాయిరాంకు కన్నీటి వీడ్కోలు

ఆళ్లపల్లి: మండలంలో గౌరిశెట్టి విక్టరీ సాయిరాం మృతికి ఆదివారం తల్లి ధనలక్ష్మి, కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, స్థానిక ప్రజలు కన్నీటితో వీడ్కోలు పలికారు. గురువారం బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన గౌరిశెట్టి విక్టరీ సాయిరాంకు పలువరురు ప్రముఖులు సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

క్రెడాయి అవార్డు గ్రహీతకు సన్మానం


వెంకటేశ్వర్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం కన్‌స్ట్రక్షన్ రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటించినందుకు గాను అందించే క్రెడాయి అవార్డును ఎస్‌కేటీ కన్‌స్ట్రక్షన్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర్‌రావు అందుకున్నారు. వారికి ఆదివారం స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్ నందు మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో వాసవీ కిట్టు మహిళా అధ్యక్షురాలు దోసపాటి లక్ష్మి, పాల్వంచ మహిళా సంఘం అధినేత రోజా తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలో ‘నూతనోత్సాహం’



ఎస్‌ఆర్‌కే స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న యాజమాన్యం, విద్యార్థులు, ప్రభుత్వ ఐటీఐలో..

మణుగూరురూరల్:

మణుగూరు మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాల్లో ఆదివారం పాత సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కేక్ కట్ చేసుకొని మిఠాయిలు పంచుకున్నారు.పట్టణంలోని ఎస్ ఆర్‌కే స్కూల్, శ్రీవిద్య టెక్నో స్కూల్, ప్రభుత్వ ఐటీఐల విద్యార్థులు, నిర్వాహకులు కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



బాలవెలుగు పాఠశాలలో...

మణుగూరుటౌన్: పంచాయతీ పరిధిలోని సీ టైప్ ఎదురుగా సంతోష్‌నగర్ బాల వెలుగు పాఠశాలలో మణుగూరు రోటరీ క్లబ్ ఆఫ్ కోల్‌ఫీల్డ్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోటరీ క్లబ్ అధ్యక్షులు దోసపాటి పిచ్చేశ్వర్‌రావు కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సభ్యులు సనల్‌కుమార్, వట్టం రాంబాబు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కార్మికుల సేవను స్ఫూర్తిగా తీసుకోవాలి


పేద విద్యార్థికి నగదు అందజేస్తున్న దృశ్యం

మణుగూరురూరల్: మణుగూరు ఏరియా పీకేఓసీ–2లోని డంపర్ సెక్షన్‌లోని కార్మికులు ప్రతిఏటా చేస్తున్న సేవా కార్యక్రమాలను కార్మికులంతా స్ఫూర్తిగా తీసుకోవాలని ఏరియా జీఎం సీహెచ్ నర్సింహారావు అన్నారు. ఆదివారం డంపర్ సెక్షన్‌లో కార్మికుల సహకారంతో ఏర్పాటు చేసిన పేదలకు దుప్పట్లు, ఆర్థికసాయం అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మాట్లాడుతూ... గత 20సంవత్సరాలుగా డంపర్ సెక్షన్ కార్మికులు పరిసర ప్రాంత నిరుపేదలకు ఆర్థికసాయం, దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తూ తమ ఉదారం చాటుకుంటున్నారని, ఇంతటి సహృదయం కలిగిన కార్మికులు అభినందనీయులన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న వలస ఆదివాసీలైన బుడుగుల గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా గొల్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థినికి డిగ్రీ చదువుల ఖర్చుల కోసం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం కార్మికుల ఆధ్వర్యంలో.. అధికారులందరూ సహపంక్తి భోజనాలు చేశారు. ఏరియా కార్మికులకు ప్రజలకు జీఎం నూతన సంవత్సర శుబాంకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు, ఏరియా ఎస్వోటూ జీఎం ఎం.సురేష్, పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి ఎల్‌వీ సూర్యనారాయణ, ప్రాజెక్టు ఇంజనీర్ పి.ఎలిషా, మేనేజర్ శ్రీహరి, డంపర్ సెక్షన్ ఇన్‌చార్జ్ పి.రామకృష్ణ, కమిటీ సభ్యులు ఆర్.నర్సయ్య, శంకర్, హనుమంతరావు, లక్ష్మణ్ రావు, ఏరియా అధికారులు కార్మికులు పాల్గొన్నారు.



వెండితెర



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం)
2 కంట్రీస్ : సత్య భాస్కర పిక్చర్ ప్యాలెస్, హలో: శివం(సారపాక) బూర్గంపాడు,

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు 'శ్రీవిద్య' విద్యార్థులు

మణుగూరురూరల్: జనవరి 6నుంచి 8వ తేదీ వరకు గోదావరిఖనిలో జరుగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ సబ్‌జూనియర్ బాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు స్థానిక శ్రీవిద్య టెక్నో జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ తెలిపారు. ఆదివారం ఆయన కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎస్‌కె.ఆసియాబేగం, బి.ప్రియాంక, టి. తేజస్విని, బి.ప్రియవాణి, ఆర్.ప్రవళిక, సీహెచ్.హర్షిత మరింత రాణించాలని ఆకాంక్షించారు.

'సీతారామ' పరిహారం చెల్లించాలి

అశ్వాపురం: సీతారామ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయి పరిహారం రాని నిర్వాసిత రైతులందరికీ వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొండికుంటలో సీతారామ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయి ఇప్పటివరకు పరిహారం రాని 30 మంది నిర్వాసిత రైతులతో ఆదివారం ఆయన సమావేశమై మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతుతో ఆయన ఫోన్‌లో మాట్లాడి నిర్వాసితులందరికీ తక్షణమే పరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. కాంతారావు మాట్లాడుతూ... పరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడం సరికాదన్నారు. నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

గుండాల: కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాలు.. జిగటి నగేష్(32) శనివారం సాయంత్రం నగేష్ పురుగుమందు తాగి వాంతులు చేసుకుంటుంటే.. గ్రామస్తులు గమనించి 108 ద్వారా స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యంకోసం ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ.. మృతి చెందాడు. గత 4రోజుల క్రితం భార్య సుమలత కూడా పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. భార్య పుట్టింటికి వెళ్లిందనే మనస్తాపానికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.

'మధ్యాహ్నం' పొట్టకొట్టొద్దు

మణుగూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తోందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బండి రాజేష్ అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో కనీస వేతనం లేకుండా కార్యకర్తలు విధులు నిర్వహించినట్లు చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రకృతి రమణీయం

మణుగూరుటౌన్: సముద్ర గర్భం నుంచి అప్పుడే ఉదయించిన సూర్యుడులా ఉన్న.. పక్క ఫొటో చూడండి. ఫిదా అయిపోయారు కదూ... ఏ కన్యాకుమారిదో, కశ్మీర్‌దో అనుకుంటే పొరబడినట్లే. మిమ్ములను మూపు తిప్పుకోనివ్వని ఈ దృశ్యం.. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మణుగూరు పెద్ద చెరువులో ఆదివారం ఉదయం కనిపించింది. సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది. నూతన సంవత్సరంలో కొంగొత్తగా సాక్షి పాఠకులకు ప్రత్యేకం ఈ ప్రకృతి రమణీయం.

క్రీడాపోటీల నిర్వహణ భేష్

అశ్వాపురం: క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రేగా కాంతారావు అన్నారు. మండల కేంద్రంలో వారంరోజులుగా ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న 14వ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఎమ్మార్పీఎస్ లెవెన్ జట్టు విజేతగా, గొందిగూడెం జట్టు రన్నరప్‌గా నిలిచాయి. సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో బ్రహ్మయ్య, రేగా కాంతారావులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మడిపల్లి రమేష్, మేకల అంజిబాబు, ఈసంపల్లి సురేష్, గద్దల రామకృష్ణ, సురేష్, రమేష్, శివకృష్ణ, పాల్గొన్నారు.



విజేత ఎమ్మార్పీఎస్ లెవెన్ జట్టు

12 గంటల పనివిధానాన్ని రద్దు చేయాలి

మణుగూరుటౌన్: భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో 12గంటల పని విధానాన్ని రద్దు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం చిక్కుడుకుంట పవర్ ప్లాంట్ సమీపంలో సీపీఐ ఎంఎల్ డివిజన్ నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బి.అయోధ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోలేటి భవానీ శంకర్, సీపీఎం నాయకులు నైనారపు నాగేశ్వర్‌రావు, బీజేపీ నాయకులు మునిగెల రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.ఉప్పల్‌రెడ్డి మాట్లాడారు. పవర్ ప్లాంట్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా కార్మికుల చేత 12 గంటలు పని చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. పవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఆచరణలో విఫలమయ్యారని విమర్శించారు. వెంటనే 12 గంటల పని విధానాన్ని రద్దు చేసి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్స్ సాధనకు జనవరి 2న అఖిలపక్షం ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్ అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రామానుజవరం సర్పంచ్ తాటి పూర్ణచందర్‌రావు, అక్కి నర్సింహారావు, చెట్టుపల్లి రామారావు, కె మధుసూధన్, వెంకన్న, పి నాగేశ్వర్‌రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ సంబంధ వ్యాధిగ్రస్తునికి ఆర్థికసాయం

బూర్గంపాడు: మండల కేంద్రం బూర్గంపాడుకు చెందిన సయ్యద్ మీర్ గతకొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న అతనికి బూర్గంపాడు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థికసాయమందించారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్‌గాంధీ చేతుల మీదుగా రూ.13వేలను అందజేశారు.సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి మీర్ సమస్యను తీసుకెళ్లి ప్రభుత్వపరంగా సాయమందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఫణీంద్ర అరెస్ట్‌కు కేంద్ర హోంశాఖ చొరవచూపాలి



మాట్లాడుతున్న దాట్ల నాగేశ్వరరావు

బూర్గంపాడు: భార్యను, కుమార్తెను మోసగించి అమెరికాలో ఉంటున్న క్రరి ఫణీంద్రను అరెస్ట్ చేసి ఇండియాకు రప్పించేందుకు కేంద్ర హోంశాఖ చొరవచూపాలని రాష్ట్ర గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 78రోజులుగా తన భర్త కోసం క్రరి మానవత అత్తింటి ఎదుట దీక్ష చేస్తుంటే, ఆమెపై వేధింపులకు పాల్పడుతున్న అత్తింటివారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మానవత భర్త ఫణీంద్రపై గృహహింస చట్టం కేసులు, అరెస్ట్ వారెంట్ ఉన్నందున అతనిని వెంటనే అరెస్ట్ చేసి ఇండియాకు రప్పించాలన్నారు. అనంతరం దీక్ష చేస్తున్న మానవతను గిరిజన సంఘాల జేఏసీ నాయకులు పరామర్శించారు.

కార్యక్రమంలో జీఎస్‌పీ రాష్ట్ర కన్వీనర్ సొందె వీరయ్య, ఏబీఎస్‌పీ రాష్ట్ర నాయకులు చుంచ సుధాకర్, సొడె చలపతి, వజ్జా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

అశ్వాపురం: నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో.. సంఘం అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి ఆదివారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సీఈఓ శివకుమార్, సిబ్బంది, రైతులు చావా రాఘవులు, రేసు సంజీవరెడ్డి, గొడుగు వెంకన్న పాల్గొన్నారు.

లక్ష్యంతోనే ఉజ్వల భవిష్యత్



వాలీబాల్ కిట్లను అందజేస్తున్న ఎస్సై

కరకగూడెం: లక్ష్యం ఉంటే విజయం వరిస్తుందని... ఇందుకు ప్రతిఒక్కరికీ ప్రణాళిక, క్రమశిక్షణ, అవగాహన ఉండాలని కరకగూడెం ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రేగళ్ల, కలవలనాగారం గ్రామాలకు చెందిన యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ.. యువత లక్ష్యంతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రెండు గ్రామాలకు చెందిన యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భీమా కోరేగావ్ యాత్రకు కార్మికులు



హైదరాబాద్ నుంచి బయలుదేరిన యాత్ర

మణుగూరురూరల్: మణుగూరు ఏరియాలోని సింగరేణి కార్మికులు ఉద్యోగులు సుమారు 30మంది సీజీఎం మాదాసి మల్లేష్ సారథ్యంలో ఆదివారం హైదరాబాద్ నుంచి భీమా కోరేగావ్ యాత్రకు(పూణే) బయలుదేరారు. ఈ సందర్భంగా సీజీఎం మల్లేష్ మాట్లాడుతూ.. భీమా కోరేగావ్ యుద్ధం జరిగిన 200సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈయాత్రను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈయుద్ధంలో 22మంది మహార్ సైనికులు వీరమరణం పొందారన్నారు. వారికి అంజలి ఘటించడానికి చేపట్టిన ఈయాత్రలో పెద్దసంఖ్యలో కార్మికులు ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఈ యాత్రకు డాక్టర్ రాజారమేష్, కార్తీక్, రాజలింగు, వెంకటరత్నం, నాగరాజు, కుమార్, కాంతారావు తదితరులు బయలుదేరి వెళ్లారు.



3 నుంచి రేషన్‌కు బయోమెట్రిక్

- 38 దుకాణాలు.. 24311 కార్డులు
- రేషన్ షాపులకు చేరిన ఈపాస్,ఎలక్ట్రానిక్ తూకం మిషన్లు

ఇల్లెందుఅర్బన్:

ఇల్లెందు మండలం, పట్టణంలోని రేషన్ దుకాణాల్లో పేదలకు సరుకులను ఇక నుంచి బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. బయోమెట్రిక్ విధానంతో అర్హులైన కార్డుదారులకు నిత్యావసరాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జనవరి 3వ తేదీ నుంచి రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ అమలవుతుంది. ఇప్పటికే అన్ని దుకాణాలకు ఈపాస్, ఎలక్ట్రానిక్ తూకం మిషన్లు వచ్చాయి.

ఇల్లెందు మండలంలో 26, పట్టణంలో 12 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మొత్తం కార్డులు 24311 (రేషన్ కార్డులు 22296, అంత్యోదయ కార్డులు 2015) ఉన్నాయి. ప్రతి నెల ఆయా దుకాణాలకు సుమారు 5600 టన్నుల బియ్యం కేటాయిస్తున్నారు. ఇక నుంచి సరుకుల పంపిణీకి ఈ–పాస్ మిషన్లు వినియోగిస్తారు. వీటి వినియోగంపై డీలర్లకు ఇప్పటికే శిక్షణ కూడా ఇచ్చారు. బయోమెట్రిక్ విధానంతో ఈ పాస్ మిషన్ల ద్వారా సరుకుల అక్రమాలకు చెక్ పడే అవకాశం ఉంది.

బయోమెట్రిక్ పనితీరు ఇలా..

రేషన్ కార్డుదారులు తమ కార్డు నంబర్ చెప్పగానే డీలర్ ఈ–పాస్ మిషన్‌లో నమోదు చేస్తారు. కార్డుదారు పేరు అందులో ప్రత్యక్షమవుతుంది. వేలి ముద్ర సేకరించి తన కుటుంబ సభ్యుల వివరాల ఆధారంగా బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేస్తారు. ఈ–పాస్ మిషన్ డివైస్ ఆన్ చేశాక బ్లూటూత్‌తో వేయింగ్ మిషన్ సింక్ అవుతుంది. తద్వారా కార్డుదారుకు సక్రమంగా సరుకులు అందుతాయని డీలర్లు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానంతో సరుకుల విక్రయం, నిల్వ, కార్డుదారుల పూర్తి వివరాలు ఈ పాస్ మిషన్‌లో నిక్షిప్తమవుతాయి.


రేషన్ దుకాణానికి చేరిన ఈ-పాస్, ఎలక్ట్రానిక్ తూకం మిషన్లు



తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

దూసుకెళుతున్న ఇల్లెందు ఏరియా

టేకులపల్లి: నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ బొగ్గు ఉత్పత్తి, రవాణాలో ఇల్లెందు ఏరియాలోని ఇల్లెందు, కోయగూడెం ఓపెన్ కాస్టులు ముందుకు దూసుకెళుతున్నాయని ఇల్లెందు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక సింగరేణి కాలనీ ఆఫీసర్స్ క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ నెలలో ఇల్లెందు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యం 4.15లక్షల టన్నులకుగాను 4.71 లక్షల టన్నుల ఉత్పత్తి (113 శాతం) సాధించినట్టు చెప్పారు. కోయగూడెం ఓసీ 2.26 లక్ష్యానికిగాను రెండు లక్షలు (89 శాతం), జేకే5 ఓసీ 1.89 లక్ష్యానికిగాను 2.63 లక్షల టన్నులు (139 శాతం) సాధించినట్టు చెప్పారు. 3.32 లక్షల టన్నులు రైల్వే మార్గం ద్వారా, 1.77 లక్షల టన్నులను రోడ్డు మార్గంలో మొత్తం 5.09 లక్షల టన్నులు రవాణా చేశామన్నారు. కోయగూడెం ఓసీ ప్రభావిత, పరిసర ప్రాంతాల్లో 5350 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. యోగా, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. 665 బదిలీ వర్కర్ పోస్టులకు సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ ఇచ్చిందని, కేటీసీ పరిధిలో 150 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. దరఖాస్తుదారులకు సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. కేటీసీ పిట్1 ఇల్లెందు ఏరియాకే తలమానికంగా ఉందన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాలో ముందుకు దూసుకుపోతున్నదని అన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణాకు అధికారులు, కార్మికులు, ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించారు. సింగరేణి అభివృద్ధికి ఆటంకం కలిగించినా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, తప్పుడు ప్రచారం చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కేటీసీ పీవో కాకురు వేణుగోపాల్, ఇల్లెందు ఏరియా పర్సనల్ మేనేజర్ చందా లక్ష్మీనారాయణ, డీజీఎం ఐఈడీ గిరిధర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్ కుమార్, పీఆర్‌ఏ సత్యనారాయణ పాసీ, ఎస్టేట్ ఆఫీసర్ నాయక్ పాల్గొన్నారు.

Zone Guide

నేడు 'డయల్ యువర్ జీఎం'

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి సోమవారం సాయంత్రం 4:30 నుంచి 5.00 గంటల 'డయల్ యువర్ జీఎం' ఉంటుంది. ఏరియా పర్సనల్ మేనేజర్ సిహెచ్.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. కార్మికులు తమ సమస్యలను 241414 నంబర్‌కు ఫోన్ చేసి, జీఎం కందుకూరి లక్ష్మీనారాయణతో చెప్పవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులంతా ఉపయోగించుకోవాలని కోరారు.

వాలీబాల్ పోటీలు నేడు ప్రారంభం

ఇల్లెందురూరల్: మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామంలో మూడు రోజులపాటు మూడు జిల్లాలస్థాయి వాలీబాల్ పోటీలు సోమవారం ప్రారంభమవుతాయి. వీటిని యంగ్ తరంగ్ యూత్ అసోసియేషన్ నిర్వహిస్తోంది. ఈ అసోసియేషన్ గత 12 సంవత్సరాలుగా మండలంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తోంది. గత ఏడాది అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ మండల అధ్యక్షుడు మూగల ఆశాలు జ్ఞాపకార్థంగా ఈ పోటీలు నిర్వహిం చనున్నట్టు అసోసియేషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహువతులుగా రూ.6016, రూ.4016, రూ.3016తోపాటు షీల్డ్ ఇవ్వనున్నట్టు వివరించారు. ఆసక్తిగల క్రీడకారులు సోమవారం ఉదయం 10.00 గంటల వరకు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టును రిజిస్టర్ చేసుకోవవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు. జట్టు నమోదుకు 95029 46616, 96182 82774, 88970 65160, 78930 76887 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

3న జీఎం కార్యాలయం ముందు ఇఫ్టూ ధర్నా

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఏరియా జేకే–5 ఓపెన్‌కాస్ట్ నుంచి సీహెచ్‌పీ వార్ఫ లోడింగ్‌కు బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో 3వ తేదీన ఏరియా జీఎం కార్యాలయాన్ని ఇఫ్టూ ముట్టడించనుంది. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు డి.ప్రసాద్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. దీనిని కార్మికులంతా విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన షటిల్ పోటీలు



విజేత జట్టు సభ్యులతో నిర్వాహకులు

ఇల్లెందురూరల్: మండలంలోని సుదిమళ్ల గ్రామ పంచాయతీ సుందరయ్య నగర్‌లో 'ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ యూత్' ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి షటిల్ సింగిల్స్, డబుల్స్ టోర్నమెంట్ పోటీలు శనివారం రాత్రితో ముగిసాయి. శనివారం రాత్రి జరిగిన ఫైనల్ పోరులో సింగిల్స్ విభాగంలో హన్మంతూ, రామ్‌చందర్ తలపడగా హన్మంతూ విజయం సాధించగా, డబుల్స్‌లో హన్మంతు టీం, విజయ్ టీంతో తలపడగా హన్మంతూ టీం విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. పోటీల్లో గెలిచిన విజేతలకు నగదు, షీల్డ్‌లను గ్రామపెద్దలు అందజేశారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ... యూత్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో ఇదే తరహాలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించాలని గ్రామస్తులు యూత్ కమిటీకి సూచించారు. కమిటీ సభ్యులు సాగర్, శ్రీకాంత్, గౌతమ్, ఆశోక్, రమేశ్, అనిల్, సందీప్, దిలిప్, సోహెల్‌లను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

నూతన సంవత్సర వేడుకలు

ఇల్లెందు: ఇల్లెందు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి స్కూల్ మైదానంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేశారు. సభ్యులు రాకం శ్యాంబాబు, దాసరి నరేందర్, ఇందిర, పులి సైదులు, విమల, ఇమ్మాన్యుయేల్, బాలు, భాస్కర్, జబ్బార్, ఆనంద్, రాజేష్, నరేందర్, భూపాల్ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

ఇల్లెందురూరల్: ఇల్లెందు ప్రజలకు వైస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఖాళీచరణ్ అశోక్ ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టేకులపల్లి: వైఎస్సార్‌సీపీ టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్ ఒక ప్రకటనలో ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ఇల్లెందుకు బస్సు యాత్ర

ఇల్లెందుఅర్బన్: నిరుద్యోగ సాధన కమిటీ బస్సు యాత్ర సోమవారం ఇల్లెందు చేరుతుందని ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు హరీష్, ప్రవీణ్, సాయి తెలిపారు. ఇల్లెందులోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.50 లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నాయకులు అభిమన్యు, సాయి, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోటీలు

టేకులపల్లి: నంద్యాతండా యూత్ , టీఎస్‌యూటీఎఫ్ టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నంద్యాతండా ప్రాథమిక పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీలు ఆదివారం ముగిసాయి. కబడ్డీ, డ్యాన్స్ పోటీలలో యువతీ, యువకులు, బాల బాలికలు హుషారుగా పాల్గొన్నారు. కబడ్డీ ప్రథమ నంద్యాతండా, ద్వితీయ కుంటల్ల, కన్సోలేషన్ బద్దుతండా , బెస్ట్ రైడర్ బి.వినోద్ కుమార్, బెస్ట్ డిఫెండర్ బి.కిరణ్‌కుమార్, డ్యాన్స్ పోటీలు ప్రథమ యూపీఎస్ బద్దుతండా, ద్వితీయ నంద్యాతండా, కన్సోలేషన్ ఆంజనేయపాలెం జట్లకు బహుమతులు అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుడు భూక్య హర్జ్య నాయక్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఎంపీటీసీ సభ్యుడు బాదావత్ బేబీ, కాంగ్రెస్ నాయకురాలు బి.హరిప్రియ, టీఎస్ యూటీఎఫ్ నాయకులు, పోటీల నిర్వాహకులు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు రామకృష్ణరాజు, బి.కిషోర్‌సింగ్, డి.ప్రసాద్, పూల్‌సింగ్, లింగానాయక్, పడ్డియా, పి.బి.శ్రీనివాస్, నాగలక్ష్మీ, గోర్యా, రామయ్య, సమ్మయ్య, కాంతి, బి.సురేశ్, కిరణ్, అశోక్, వినోద్, అంజయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

టేకులపల్లి: మండల కేంద్రంలోని సింగరేణి కాలనీలో సింగరేణి డైరీ, క్యాలెండర్‌ను ఇల్లెందు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ , మిగిలిన అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి వైభవాన్ని వివరించారు. కేటీసీ పీవో కాకురు వేణుగోపాల్, ఇల్లెందు ఏరియా పర్సనల్ మేనేజర్ చందా లక్ష్మీనారాయణ, డీజీఎం ఐఈడీ గిరిధర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్ కుమార్, పీఆర్‌ఏ సత్యనారాయణ పాసీ, ఎస్టేట్ ఆఫీసర్ నాయక్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ విజేత ఆనంద్-11 టీమ్



విజేత జట్టుకు బహుమతి ప్రదాన దృశ్యం

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఏరియా సింగరేణి గ్రౌండ్‌లో గత వారం రోజులుగా సీనియర్ క్రికెట్ క్రీడాకారుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. విజేతలకు ఏరియా సింగరేణి జనరల్‌మేనేజర్ కందుకూరి లక్ష్మీనారయణ, ఎస్‌ఐ సతీష్ బహుమతులు అందజేశారు. ఈ టోర్నిలో మార్నింగ్–11 జట్టుపై ఆనంద్ –11 జట్టు విజేతగా గెలిచింది. మొదటగా బ్యాటింగ్ తీసుకున్న మార్నింగ్ 11 జట్టు నిర్ణిత 8 ఓవర్లల్లో 59 పరుగులు సాధించింది. ఆనంద్ 11 జట్టు 6 ఓవర్లలో 60 పరుగులు సాధించి విజేతగా నిలిచింది.

ఉద్యోగ విరమణ సిబ్బందికి సన్మానం



రాధాకృష్ణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్: ఉద్యోగ విరమణ చేసిన మండలంలోని రొంపేడు పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ గోవిందం రాధాకృష్ణను ఆదివారం రొంపేడు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. వైద్యాధికారిణి డాక్టర్ సంధ్య, ఏఎమ్‌ఓ వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది భద్రు, అరుణ, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

ఇల్లెందుఅర్బన్: ఉద్యోగ విరమణ చేసిన జీఎం కార్యాలయంలోని పర్యావరణ విభాగం కార్మికురాలు మణిని ఆదివారం జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ పూలమాల, శాలువాతో సత్కరించారు. ఎస్వోటూజీఎం మల్లెల సుబ్బారావు, పర్సనల్ మేనేజర్ సిహెచ్.లక్ష్మీనారాయణ, పర్యావరణ అధికారి నందిగమ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మణికి జ్ఞాపిక అందిస్తున్న జీఎం లక్ష్మీనారాయణ

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లెందుఅర్బన్: సింగరేణి యాజమాన్యం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు, అధికారులకు వారి కుటుంబీకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, నజీర్ బాషా, గిరిధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.